నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం
8 మే 2024
పేజీలు 12
ప్రకాశం బాపట్ల



# 'మాగుంట' పక్కా లోకల్

ఒంగోలు పీఠంపై మరోసారి మాగుంట మార్క్

మాగుంటకు పట్టం కట్టేందుకు సంసిద్ధంగా ప్రజలు

స్థానికేతరుడిగా చెవిరెడ్డిపై ముద్ర - చెవిరెడ్డిపై అపనమ్మకంతో సొంత క్యాడర్

ఎన్నికల తరువాత ముఖం చాటేస్తారని చర్చ

అక్రమాలకు అడ్డాగా నాడు చిత్తూరు.. నేడు ప్రకాశం మారతుందని ఆందోళన

మాగుంట ప్రచార ధాటిని తట్టుకోలేకపోతున్న వైకాపా

మాగుంటకు జననీరాజనం పడుతున్న ఒంగోలు పార్లమెంట్ ప్రజలు

చెవిరెడ్డి అవినీతిపై ప్రజల్లోకి చొచ్చుకెళ్లిన చంద్రబాబు వ్యాఖ్యలు

ఒక వైపు ప్రజాభిమానం కలిగి జిల్లావాసులతో సుపరిచితులైన నేత.. మరోవైపు ఇతర జిల్లా నుంచి వచ్చిన నాయకుడు.. ప్రజా మద్దతుతో ప్రచారంలో మాగుంట దూసుకువెళుతుండగా.. చిత్తూరు నుంచి దిగుమతి అయిన చెవిరెడ్డికి మాత్రం ప్రజల నుంచి వ్యతిరేకత సెగ తగులుతూనే ఉంది.. త్వరలో జరగనున్న ఒంగోలు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తమ మద్దతును తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డికి ఇచ్చేందుకు సిద్ధమైన తరుణంలో ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా మాగుంట గెలుపు నల్లేరుపై నడకగా మారింది.

3 లో...

# అనగాని జోరు.. ప్రత్యర్థుల బేజారు



## రేపల్లె ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ ఖాయమనే సంకేతాలు

ప్రజలకు అండగా ఉండే అనగానిని గెలిపించాలి

తెదేపా, జనసేన, బిజెపి నేతల విస్తృత ప్రచారం

సూర్యప్రతినిధి, ఒంగోలు

రాష్ట్ర వ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకున్న రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమేనని నాయకులు, కార్యకర్తలు బాహాటంగానే చర్చిస్తున్నారు. 2009లో రాజకీయ అరంగ్రేటం చేసిన అనగాని ఓటమి పాలైనప్పటికీ నియోజకవర్గ ప్రజలను ఆదరించడంలో అండగా ఉన్నారు. కాబట్టే 2014లో నియోజకవర్గ ప్రజలు విజయం అందించారు. అదే తరుణంలో 2009లో ప్రజారాజ్యం పార్టీ తరపున పోటీ చేసిన డాక్టర్ ఈవూరు గణేష్ ఓటమి తర్వాత ఏ ఒక్క కార్యకర్తకు కూడా

మిగతా 3లో

# కూటమి పాలనతోనే పల్లెలకు మహర్దశ

వైకాపాలో అభివృద్ధికి నోచుకోని పల్లెలు

సౌకర్యాల లేమితో సతమతమవుతున్న ప్రజలు

చిన్నగంజాం మండలంలో పరిశ్రమను ఏర్పాటు చేస్తాం

వేలాది మందికి ఉద్యోగం అవకాశం కల్పిస్తాం

ప్రజా కూటమి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: వైసీపీ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి లేక పల్లెలన్నీ మసకబారాయని, త్వరలో ప్రజా కూటమి పాలనలో పల్లెలకు మహర్దశ వస్తుందని తెలుగుదేశం, జనసేన, బిజెపి ప్రజా కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మంగళ వారం చిన్నగంజాం మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన ఆయన పలు సభల్లో ప్రసంగించారు. పల్లెల్లో కనీసం మౌలిక వసతుల లేమితో నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలు సమస్యలతో ఏకరు పెడుతున్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా కనీస వసతులైన రోడ్ల కనెక్టివిటీ, తాగునీరు, ఇళ్ల స్థలాలు, తదితర సౌకర్యాలు వైసిపి ప్రభుత్వం కల్పించలేకపోయిందని ఎద్దేవా చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పల్లెలకు రోడ్లు, ఎన్టీఆర్ గృహకల్ప కింద ఇల్లు కట్టించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వం దేనన్నారు. అన్ని గ్రామాలకు సిసి రోడ్లు నిర్మిస్తానని జగనన్న కాలనీలు నిర్మిస్తానని

మిగతా 3లో







# అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా

సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి, అఖండ మెజార్టీతో గెలిపించండి

ఆలూరు, గాదెపాలెం, బీరంగుంటలో దామచర్ల రోడ్‌షోకు విశేష స్పందన

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలం ఆలూరు, గాదెపాలెం, బీరంగుంట గ్రామాల్లో ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ నందు రోడ్డు షో నిర్వహించారు. జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్‌లతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ప్రతీ గ్రామంలో దామచర్లకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి జనార్దన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలు అందరికీ అందజేస్తామన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమిని గెలిపించాలని కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రత్యేక ప్రణాళిక ద్వారా ఒంగోలు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నెంబర్ వన్ స్థానంలో నిలుపుతానని హామీ ఇచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, అదేవిధంగా మాగుంట శ్రీనివాసులరెడ్డికి కూడా సైకిల్ గుర్తుపై ఓటేసి ఎంపీగా గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# 13న పోలింగ్‌కు పటిష్ఠ ఏర్పాట్లు

జిల్లాలో ఈవిఎం కమీషన్ ప్రక్రియ పూర్తి

మొత్తం 18,22,470 మంది ఓటర్లు

14,46,495 మందికి ఓటరు స్లిప్‌లు పంపిణీ

ఎన్నికల సంఘం నిబంధనలు పక్కాగా అమలు

ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు

మీడియాతో జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్

12 లో...



# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి



బాపట్ల మేజర్‌న్యూస్: సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నిరంతర నిఘా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. బాపట్ల, రేపల్లె నియోజకవర్గాలలోని పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి మంగళవారం పరిశీలించారు. రేపల్లె పేటేరు, తదితర ప్రాంతాలలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ రోజు వెబ్ క్యాస్టింగ్, వీడియోగ్రఫీ ఉండాలన్నారు. గత ఎన్నికలలో పరిస్థితులు, అనుభవాలపై ఆరా తీశారు. సూక్ష్మ పరిశీలకులు నిరంతరం పరిశీలించేలా చూడాలన్నారు. తొలుత బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ లో ఓటింగ్ సరళిని ఆయన పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం రేపల్లె ఆర్డిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ ను పరిశీలించారు.ఆయన వెంట జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, రేపల్లె ఆర్డిఓ హేలా షారోన్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా దామోదర సంజీవయ్య వర్ధంతి



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం నారా చంద్రబాబునాయుడు కళాక్షేత్రం ప్రాంగణంలోని ఏఎన్‌పి ఎస్ జిల్లా కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 53వ వర్ధంతి సందర్భంగా టిడిపి నాయకులు,ముస్లిం మైనారిటీ జిల్లా అధ్యక్షులు పటాన్ రాజేష్ సంజీవయ్య చిత్ర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పటాన్ రాజేష్ మాట్లాడుతూ ప్రజల కష్టాలను ఎరిగి ప్రజల నుంచి పుట్టిన నాయకులు సొంత లాభం కంటే ప్రజా సంక్షేమమే ఎక్కువగా చూస్తారు అనడానికి దామోదర సంజీవయ్య జీవితమే ఒక గొప్ప నిదర్శనం దామోదర సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లోనే వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకి దేశంలో మొట్టమొదటిసారిగా వృద్ధాప్య పింఛన్ పథకాన్ని అమలు చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్లో పారిశ్రామిక అభివృద్ధి కోసం బీహెచ్ఈఎల్ ఐ టి పి ఎల్ వంటి కంపెనీలతో పాటు వ్యవసాయ అభివృద్ధి కోసం ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. గాజులదిన్నె, వంశధార ప్రాజెక్టులను, నిర్మించి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఆనాటి బడ్జెట్లో రూ. 77 కోట్ల రూపాయల కేటాయించిన ఘనత దామోదర సంజీవయ్యకే దక్కుతుందన్నారు. లంచాలను రూపుమాపడానికి దేశంలో మొట్టమొదటిసారిగా ఏసీబీని ఆ రోజుల్లోనే ఏర్పాటు చేసిన ఘనత ఆయనకి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిరాజుద్దీన్, తాజుద్దీన్, ప్రభుదాసు, షేక్ దిలీప్, కరిముల్లా, భాష, సుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్ : ఈనెల 13వ తేదీ పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులకు ప్రత్యేకమైన వసతులు ఎన్నికల కమిషన్ కల్పిస్తున్నట్లు స్వీప్( పి ఢబ్లు డి)నోడల్ అధికారి గుణశీల చెప్పారు. అన్ని పోలింగ్ బూత్ ల వద్ద ర్యాంప్ సౌకర్యం, వీల్ చైర్ సౌకర్యం కల్పిస్తారని వివరించారు. సువిధం యాప్ లో నమోదు చేసుకున్న దివ్యాంగులకు,సీనియర్ సిటిజనులకు ఆసరా అందించేందుకు స్వచ్ఛంద సేవకుల సౌకర్యం కూడా ఏర్పాటు చేయబడునని ఆమె తెలిపారు. మంగళవారం గడియారం స్తంభం సెంటర్లో స్వీప్ ఫ్లెక్సీ ఆవిష్కరణ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి వై పిచ్చిరెడ్డి, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు పాల్గొన్నారు.

# ఓటుపై చైతన్యం....

### ఒంగోలులో స్వీప్ 'యువ ఓటరు సంకల్పం' బైక్ ర్యాలీ

### ఓటు వినియోగంలో యువత ముందుండాలి

### జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : త్రివర్ణ జాతీయ పతాక రెపరెపలు, యువత కేరింతలతో ఒంగోలు నగర రోడ్లు మంగళవారం ఉదయం సందడిగా మారాయి. స్థానిక మినీ స్టేడియం నుంచి కలెక్టర్ కార్యాలయం, కోర్టు సెంటర్ మీదగా మంగమూరు రోడ్డులోని హైవే జంక్షన్ వరకు నాలుగు కిలోమీటర్లకు పైగా సాగిన బైక్ ర్యాలీ దీనికి కారణమైనది. కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ ఈ బైక్ ర్యాలీకి ప్రత్యేకంగా సారథ్యం వహించడంతో నగరవాసులు ఆసక్తిగా వీక్షించారు. ఓటు హక్కు వినియోగం గురించి, ముఖ్యంగా పట్టణ యువతలో అవగాహన కల్పించి ఓటింగ్ శాతం పెరిగేలాగా 'స్వీప్' కార్యక్రమంలో భాగంగా 'ప్రకాశం యువ ఓటరు సంకల్పము 'పేరుతో 500లకు పైగా బైకులతో ఈ ర్యాలీని నిర్వహించారు. తొలుత ఈ ర్యాలీకి ప్రారంభ కేంద్రమైన మినీ స్టేడియానికి వచ్చిన ఎన్.సీ.సీ కార్యకర్తలు, వివిధ కళాశాలల విద్యార్థులు, దివ్యాంగులు, వివిధ వర్గాల యువతను ఉద్దేశించి కలెక్టర్ ప్రసంగించారు. ఓటు హక్కు వినియోగించుకోవడంలో యువత ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. అర్హులైన ఇతర ఓటర్లతోనూ ఓటు వేయించడంలో యువత చురుకైన పాత్ర పోషించాలని ఆయన సూచించారు. ఓటు హక్కు ప్రాధాన్యత, దానిని వినియోగించుకోవలసిన ఆవశ్యకతపై సమాజంలో చైతన్యం కల్పించడానికి 'సంకల్పం 'పేరుతో జిల్లా వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ప్రత్యేకంగా యువతను చైతన్య పరచడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒక పండుగ వాతావరణంలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా అర్హులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. స్వేచ్ఛాయుత ఎన్నికలకు ప్రతీకగా పావురాలను ఎగరవేసి, రంగురంగుల బెలూన్లను గాలిలోకి ఆయన విడిచిపెట్టారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దలు ప్రార్థనల అనంతరం జెండా ఊపగా, బైక్ ర్యాలీకి కలెక్టర్ సారథ్యం వహించారు. ర్యాలీ ముగింపులో మంగమూరు రోడ్డులోని రత్నదీప్ షాపింగ్ మాల్ వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి, ప్రలోభాలకు లొంగకుండా తాము ఓటు వేస్తామని ఓటర్లతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కు వినియోగించుకో వలసిన ఆవశ్యకతపై 'స్వీప్' బృందం నిర్వహించిన ప్రత్యేక వీడియోలను ఈ సందర్భంగా కలెక్టర్ ఆవిష్కరించారు. ఎవరెస్ట్ పర్వతారోహకుడు, యూత్ ఐకాన్ అయిన హిమామ్ షా, స్కేటింగ్‌లో ప్రతిభ చాటుతున్న విద్యార్థులు కూడా ఈ ర్యాలీలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్వీప్ నోడల్ అధికారులు బి.రవి, జ్యోతి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నుంచి చీఫ్ కోచ్ రాజరాజేశ్వరి, డి.ఎం.హెచ్.ఓ.సురేష్ కుమార్, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి. అర్చన, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ హేమంత్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జునరావు, ఒంగోలు ఆర్డిఓ సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, వివిధ శాఖల ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నీతికి,నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం వంగవీటి రాధాకృష్ణ: వేల్పూరి శ్రీనివాసరావు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: ప్రజానేత,వంగవీటి రంగా వారసుడు వంగవీటిరాధాకృష్ణ నీతికి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం అటువంటి వ్యక్తి మీద,వైసిపి నాయకుడు వంగవీటి నరేంద్ర అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటని సౌత్ ఇండియన్ కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు.మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విజయవాడ మాజీ శాసన సభ్యులు వంగవీటి రంగా హత్యలో ప్రధాన కుట్రదారుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని,రంగాను సిఎం కాకుండా అడ్డుకోవడానికే కుట్ర చేశారని శ్రీనివాసరావు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కి చెందిన ఎంఎల్ఏ రంగా హత్యలో నిందితులకు,వైఎస్ రాజశేఖరరెడ్డి కాంగ్రెస్ పార్టీ లో ఎంఎల్ఏ టికెట్ ఇచ్చి,రూ 500 కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమిని సిఎం గా ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి బహుమతిగా ఇచ్చారని శ్రీనివాసరావు విమర్శించారు.కాపు నేస్తం కు కాపు ద్రోహి గా ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు పెట్టినా ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు.కృష్ణా జిల్లా కు ప్రజా ఉద్యమాల చరిత్ర కలిగిన వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలని కోటి మంది అడిగినా సిఎం జగన్,రంగా పేరు పెట్టకుండా మోసం చేశారని శ్రీనివాసరావు పేర్కొన్నారు. రంగా హత్యను సమర్థిస్తున్నానని టివి చానల్ లో చెప్పిన గౌతం రెడ్డి కి,సిఎం జగన్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చిన పార్టీలో ఎందుకు సభ్యత్వం తీసుకున్నారని వంగవీటి నరేంద్రను ప్రశ్నించారు.రంగా కు అసలు సిసలు వారసుడు వంగవీటి రాధాకృష్ణ మాత్రమే నని వేల్పూరి స్పష్టం చేశారు.పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టింది వ్యక్తుల కోసం కాదు,రాష్ట్రం కోసమని,జగన్ దోపిడీ చేయడం కోసం పార్టీ పెట్టారని తెలిపారు.హంతకుల పార్టీ లో చేరి నరేంద్ర నీతులు చెప్పడం సరికాదు అని శ్రీనివాసరావు పేర్కొన్నారు.రాష్ట్రంలో మాఫియా గ్యాంగ్ కు, ప్రజల మధ్య పోరాటం జరుగుతున్నదని,కావున వచ్చే ఎన్నికల్లో ప్రజలు సంక్షేమం కోసం కృషి చేస్తున్న తెలుగుదేశం,బిజెపి, జనసేన కూటమికి మద్దతు ఇవ్వాలని అన్ని వర్గాలకు శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

# యానాదులకు అన్ని వేళలా మేము రక్షణ కవచంలా ఉంటాం:తేనేటి రమ్య



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల సూర్య లంకలోని తిరువీధుల సాంబయ్య యానాది కాలనీ లోని బాపట్ల టిడిపి ఎంపి అభ్యర్థి తేన్నేటి వెంకట కృష్ణ ప్రసాద్ చిన్న కుమార్తె పి.రమ్య యానాది కాలనీ లో పర్యటించి వారి స్థితి గతులు, ఆర్థిక ఇబ్బందులు, కరెంట్, మరుగుదొడ్లు లేకపోవడం స్వతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినప్పటికి కనీస అవసరాలు కల్పించడంలో గత ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో యానాదులకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలు, మరుగుదొడ్లు, కరెంట్, నీటి వసతి, లోన్స్ ఇవ్వకపోవడం దారుణమని అవేదన చెందారు. రాబోయే రోజుల్లో ఇక్కడ నివసించే వారికి ఇళ్ళు, ఇళ్ల స్థలాలు, లోన్స్ అన్ని ఇప్పిస్తామని, అమాయకులైన యానాది ప్రజల గతంలో దాడులు, దౌర్జన్యాలు జరిగి ఉండవచ్చు కానీ ఈ రోజు నుండి వారికి మేము అండగా ఉంటామని బాపట్ల టిడిపి ఎంపి అభ్యర్థి తేన్నేటి వెంకట కృష్ణ ప్రసాద్ కుమార్తె పి రమ్య హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా తిరువీధుల శంకర్ ప్రసాద్ ఆధ్వర్యంలో రమ్యని వారికి కుటుంబ సభ్యులను శాలువా, పుష్ప గుచ్చాలతో ఘనంగా సన్మానించారు కాలనీవాసులు.

# చేనేత కుటుంబాలకు టిడిపితోనే న్యాయం:దివి రాంబాబు

చెరుకుపల్లి, మేజర్ న్యూస్: చేనేత కుటుంబాలకు న్యాయం జరగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు అన్నారు. మంగళవారం స్థానిక లక్ష్మీ వ్యూవర్స్ కాలనీలో ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో దివి రాంబాబు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేనేత కుటుంబాలకు జరిగే మేలును వివరించారు. కావున సైకిల్ గుర్తుపై ఓటు వేసి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, కందుల చంద్రమౌళి, విన్నకోటి రామారావు, అవ్వరు రామారావు, అంది సాంబశివరావు, ఆకురాతి కోటేశ్వరరావు, మమ్ములేటి ఆంజనేయులు, ఓరుగంటి శివ నాగేంద్రం, పెనుమర్తి రత్తయ్య, ఆకురాతి నాగేశ్వరరావు, దామర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# 'మాగుంట' పక్కా లోకల్

సూర్యప్రతినిధి, ఒంగోలు

ప్రకాశం జిల్లా ప్రజలతో సుదీర్ఘ రాజకీయ అవినాభావ సంబంధాలను ఏర్పాటు చేసుకొని ఉన్న మాగుంట శ్రీనివాసులురెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో మాగుంట విజయం కోసం అన్ని వర్గాల ప్రజల శక్తివంచన లేకుండా కష్టపడటమే కాకుండా ఆయన గెలుపు సునాయశం అని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రకాశం జిల్లాలో మాగుంట కుటుంబం తమ సామాజిక, రాజకీయ సేవలతో ప్రజలతో మమేకమయ్యింది. ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్న సుబ్బరామిరెడ్డి కాలం నుంచి జిల్లా వాసులకు మాగుంట కుటుంబం పెద్దదిక్కుగా మారింది. స్థానికంగా ఎంతమంది నాయకులు ఉన్నప్పటికి మాగుంట కుటుంబానికి ప్రజల్లో ఉన్న ఆదరణ ప్రత్యేకంగానే చెప్పాలి. ప్రతిష్టాత్మకంగా జరగుతున్న ఈ ఎన్నికల్లో మాగుంట విజయం కోసం ఆయన కుటుంబసభ్యులైన కుమారుడు రాఘవరెడ్డి, కోడలు చందనలు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పర్యటనలు చేస్తూ ప్రజల మద్దతు పొందుతున్నారు. మరో వైపు మాగుంట శ్రీనివాసులు రెడ్డి పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాలలో ఎక్కడికి వెళ్లిన ప్రజలు జననీరాజనం పడుతున్నారు. ఈ క్రమంలో లోకల్ ముద్ర వేసుకొని ఒంగోలు పార్లమెంట్‌లో ప్రత్యేక స్థానాన్ని పొందిన మాగుంటను ఎదుర్కొనేందుకు చిత్తూరు జిల్లాకు చెందిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని వైకాపా తమ పార్టీ ఎంపి అభ్యర్థిగా బరిలో దించింది. అయితే చెవిరెడ్డికి తొలి నుంచి సొంత పార్టీ వర్గీయుల నుంచే ఆదరణ లేకపోవడంతో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటూ వచ్చారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చెవిరెడ్డికి ప్రజల్లో మద్దతు పెరగకపోగా చిత్తూరు జిల్లాలో తాను చేసిన ఏకపక్ష ధోరణులు, అవినీతి ఆరోపణలు చెవిరెడ్డికి విఘాతంగా మారాయి. ప్రకాశం జిల్లాలోను అదే సంస్కృతి కొనసాగుతుందని జిల్లా వాసులు చెవిరెడ్డి నాయకత్వంపై విముఖత కనబరుస్తున్నారు. ఇప్పటికే చెవిరెడ్డి జిల్లాలో వైకాపా శ్రేణులను నమ్మలేని స్థితికి చేరుకున్నారని గ్రహించిన సొంత పార్టీ క్యాడర్ ఆయనకు దూరమయ్యారు. దీంతో చెవిరెడ్డి ఎన్నికల నిర్వహణ కోసం ఏకంగా సుమారు 700 మంది ఉద్యోగులను రంగంలోకి దింపి ఎన్నికల నిర్వహణను కొనసాగించే పరిస్థితి నెలకొంది. ఆ ఉద్యోగుల పెత్తనంలో మనం



నడిస్తే మన భవిష్యత్తు ఏమిటని వైకాపా క్యాడర్‌కు వెంటాడుతుంది. ఎన్నికల్లో ఎలాంటి ఫలితాలు వచ్చినా మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రకాశం జిల్లా ప్రజలను వదలకుండా తాను మీ వెంటే అని గత మూడు దశాబ్దాల రాజకీయ జీవితంలో నమ్మకం పొందారు. ఒకవేళ వైకాపా ఓడితే చెవిరెడ్డి జిల్లాను విడిచి వెళ్లిపోతారని అప్పుడు తమ పరిస్థితి ఏమిటనే భావన క్యాడర్‌కు ఆందోళన కలిగిస్తుంది. మరో వైపు చెవిరెడ్డి విధాన నిర్ణయాలు సొంత పార్టీకి చెందిన కొందరు ఎమ్మెల్యే అభ్యర్థులకు నచ్చని పరిస్థితి నెలకొనడంతో వైకాపాలోనే చెవిరెడ్డికి క్రాస్ ఓటింగ్ జరిగే అవకాశం మెండుగా ఉన్నాయని విశ్లేషకులు అంటున్నారు.

### చెవిరెడ్డి నాయకత్వంపై అపనమ్మకం

ఒంగోలు పార్లమెంట్ వైకాపా అభ్యర్థిగా పోటీలో ఉన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిపై ప్రజల్లో అపనమ్మకం నెలకొంది. స్థానికేతరుడు కావడంతో ఎన్నికలు ముగిసిన తరువాత ముఖం చాటేస్తారని సొంత పార్టీ వర్గీయులేే అంటుండటంతో ప్రజలు ఆయన నాయకత్వాన్ని ఆమోదించడం లేదు. ఇదే క్రమంలో చిత్తూరులో, చంద్రగిరిలో చెవిరెడ్డి గత ఐదేళ్ల కాలంలో చేసిన ఏకపక్షధోరణలు, స్థానికంగా అక్కడి ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రజలు తెలుసుకుంటున్నారు. దీంతో పాటు చెవిరెడ్డిపై వస్తున్న అవినీతి ఆరోపణల నేపథ్యంలో ప్రకాశం జిల్లా కూడా చిత్తూరు మాదిగా అవినీతి ఊబిలో కూరుకుపోతుందనే ఆందోళన నెలకొంది. ఇటీవల ప్రకాశం జిల్లాలో పర్యటించిన చంద్రబాబు సైతం చెవిరెడ్డి ఎర్రచందనం స్మగ్లర్ అని అక్కడ అక్రమ సంపాదన పూర్తయి తరుణంలో నల్లమల్లపై కన్నేస్తారనే ప్రచారం చేయడంతో ప్రజలు ఆలోచనలో పడ్డారు. ఒక వైపు జిల్లా వాసులలో స్థానికుడిగా ముద్ర వేసుకున్న మాగుంట ప్రచారం కూడా చెవిరెడ్డికి సంకటంగా మారింది. మాగుంటకు లభిస్తున్న ప్రజాదరణతో వైకాపా వక్రమార్గాలు ప్రారంభించింది. ఈ క్రమంలో చెవిరెడ్డి, వైకాపా నాయకులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు తెరలేపారనే అరోపణలున్నాయి. అయితే ప్రజానేతగా ప్రకాశం జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా పేరుపొందిన మాగుంట శ్రీనివాసులురెడ్డికి ఒంగోలు పార్లమెంట్ ప్రజలు పట్టంకట్టేందుకు సంసిద్ధంగా ఉన్నారు.

## అనగాని జోరు.. ప్రత్యర్థుల బేజారు

**మొదటి పేజీ తరువాయి** అందుబాటులో లేరని, కష్టం వచ్చినా చెప్పుకునేందుకు అండగా నిలబడలేదని అప్పటి ప్రజారాజ్యం పార్టీ నాయకులు గణేష్ వెంట తిరిగిన కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో ప్రజలకు అండగా నిలబడే అనగాని నే గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తలు నాయకులు అంటున్నారు. ప్రస్తుత వైసిపిలో నాయకులు గ్రామాలు వార్డుల్లో తూతూమంత్రంగా తిరుగుతూ ప్రచారం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తద్వారా నియోజకవర్గంలో తీవ్ర నష్టం జరిగే అవకాశాలు లేకపోలేదని వైసిపి నాయకులు బాహాటంగా విమర్శిస్తున్నారు. గతంలో పార్టీ కోసం పని చేసిన నాయకులు కార్యకర్తలు నేటి వరకు కూడా అసంతృప్తిగానే మెలుగుతున్నారని, ఈ అసంతృప్తి రేపటి భారీ మూల్యానికి తప్పదనే హెచ్చరికలు వెలువడుతున్నాయి. 2019 ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా జగన్ గాలి వీచినప్పటికీ నియోజకవర్గంలో 40 ఏళ్ల రాజకీయ సుదీర్ఘ అనుభవం కలిగి వివిధ పదవులు అనుభవించి అందరికీ అందుబాటులో ఉన్న మోపిదేవి వెంకటరమణారావు నియోజకవర్గంలో ఓటమిపాలయ్యారు. ఎన్నికల తర్వాత గణేష్ ప్రజలకు అందుబాటులో ఉండరని, అలాంటి వ్యక్తి వెంట నడిచి అభాసుపాలు కాకూడదని నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తద్వారా వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తల్లో కొంతమేర నిరుత్సాహం ఏర్పడింది. రాజకీయ సమీకరణాలు రోజురోజుకు మారుతుండడంతో నాయకుల్లోనూ కార్యకర్తలలో కొంతమేర అసంతృప్తి వ్యక్తం అవుతుంది అందరిని కలుపుకుంటూ పేరుపేరునా పలకరిస్తూ అందరిలో ఒకరిగా మారిన అనగానిని ఢీకొట్టడం అంటే అంత సులువైన విషయం కాదనేది స్పష్టమవుతోంది. ఏ ఒక్కరికి ఆపద వచ్చిన పదవి ఉన్నా లేకున్నా అండగా నిలబడ్డారని అలాంటి వ్యక్తిని మరోసారి గెలిపించుకోవాలని నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఏ గ్రామానికి వెళ్లిన గజమాలలు, పూలమాలలతో స్వాగతం పలుకుతూ అనగాని విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేస్తున్నారు.



## కూటమి పాలనతోనే పల్లెలకు మహర్దశ

**మొదటి పేజీ తరువాయి** ఊదరగొట్టి ఓట్లు వేయించుకున్న జగన్ రెడ్డి ప్రభుత్వం అరకొరగా పనులు చేసి ప్రజలని మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్లెల్ని అభివృద్ధి చేయాలన్న, వారికి ఆర్థిక స్వావలంబన చేకూర్చాలన్న ప్రతి ఒక్కరి జీవితం బాగుపడాలన్న బిజెపి జనసేన తెదేపా ఉమ్మడి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కూటమి మేనిఫెస్టో ప్రజలందరికీ ఆమోదయోగ్యంగా ఉందని, ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక అందరికీ సంక్షేమ కార్యక్రమాల్ని అమలు చేస్తామన్నారు. ప్రజలందరి జీవితాలలో వెలుగు నింపుతామన్నారు. వృద్ధులకి వితంతువులకి పెన్షన్ మూడువేల నుంచి 4000 రూపాయలకి పెంచుతామని చెప్పారు.చదువుకున్న యువత నిరుద్యోగ సమస్యతో బాధపడుతున్నారని తెలిపారు. ఉద్యోగం వచ్చే వరకు 3000 రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. చిన్నగంజాం మండలంలో ఐదువేల నుంచి పదివేల ఉద్యోగాలు వచ్చే పరిశ్రమలు ఈ ప్రాంతానికి తీసుకువస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ ఎన్నికలు చాలా కీలకమైనవని అందరూ ఆలోచించి అభివృద్ధి చేసే ఉమ్మడి కూటమికి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

## హెడ్ కానిస్టేబుల్ వెంగళ్‌రెడ్డిపై అట్రాసిటి కేసు కట్టకుండా తాత్సారం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కులం పేరుతో దూషించిన చీమకుర్తి స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వెంగల్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయకుండా అక్కడ పోలీసు అధికారులు తాత్సారం చేస్తున్నారని బాధితురాలు దేవరపాలెం గ్రామవాసి అన్నంగి కాశమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. 10 రోజుల నుండి చీమకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్, డిఎస్పీకి అనేక దఫాలుగా విన్నవించినప్పటికీ ఎవ్వరూ పట్టించుకోడం లేదని ఆరోపించారు. సోమవారం ఒంగోలు డిఎస్పీ కిషోర్ కుమార్ వద్దకు వచ్చి అర్జీ రూపంలో సమస్యను వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత నెల 21న పాటిబండ్ల పెద్ద ఏసోబు, పాటిబండ్ల నాగమణి గతంలో చిన్న గొడవల నేపథ్యంలో ఇరువురిని చీమకుర్తి పోలీస్ స్టేషన్ పిలిచారు. ఈ క్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంగళ్‌రెడ్డి మాదిగ మహిళను అని చూడకుండా కులం పేరుతో దూషిస్తూ, అసభ్య పదజాలంతో ఇష్టమెచ్చినట్లు మాట్లాడి అందరి ముందు అవమాన పరిచారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీకి కూడా ఫిర్యాదు చేశామని పేర్కొంది.

# 13న పోలింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు: మీడియాతో కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఈ నెల 13న జరగనున్న పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపడుతున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎ.ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూములో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్, జిల్లా ఎస్.పి గరుడ్ సుమిత్ సునీల్‌తో కలిసి పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 13న జరగనున్న పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ రోజుతో ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు జిల్లాలోని 8 నియోజకవర్గాలకు సంబంధించి ఈవిఎం కమీషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఈరోజు వరకు 80 శాతం మేరకు ఓటరు స్లిప్‌లను పంపిణీ చేయడం జరిగిందని, జిల్లాలో మొత్తం 18,22,470 మంది ఓటర్ల వుండగా 14,46,495 మందికి ఓటరు స్లిప్‌లను పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఓటర్ స్లిప్ పంపిణీ ప్రక్రియ ను రెండు రోజుల్లో పూర్తిచేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. జిల్లాలోని అన్నీ నియోజక వర్గాల్లో ఈ నెల 4వ తేదీ నుండి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ జరుగుచున్నదని, జిల్లాలోని 8 నియోజక వర్గాల పరిధిలో హెూమ ఓటింగ్‌తో కలుపుకొని మొత్తం 22,132 పోస్టల్ బ్యాలెట్స్‌లో ఈ నెల 6వ తేదీ నాటికి 16,215 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు ను వినియోగించుకున్నారన్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమునులో 08592 288599 టెలిఫోన్ నెంబర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఎవైన పిర్యాదులు చేయుట గాని లేదా సందేహాలను తెలుసుకొనుటకు ఈ టెలిఫోన్ నెంబర్‌కు కాల్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు రాజకీయ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన చున్నారని వివిధ దినపత్రికల్లో, సివిజిల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులపై సమగ్రంగా విచారణ చేసి వారిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. 12న జిల్లాలోని ఆయా నియోజకవర్గాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి సంబంధిత పోలింగ్ కేంద్రాలను పోలింగ్ పార్టీలను పంపుటకు అవసరమైన 486 వాహనాలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. పోలింగ్ సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రానికి పోలింగ్ ముందు రోజు 12వ తేదీనే వెల్లుచున్నందున ఆయా పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సిబ్బంది బస చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఇప్పటివరకు సివిజిల్ ద్వారా 885 కేసులు రిపోర్ట్ కాగా, 746 కేసులపై చర్యలు తీసుకోవడం జరిగిందని, రిపోర్ట్ కాబడిన కేసుల్లో 97 శాతం కేసులు పరిష్కరించి సరాసరి 32 నిమిషాల్లో పరిష్కరించినట్లు కలెక్టర్ వివరించారు.



ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండి 3.83 కోట్ల విలువ గల సరుకును సీజ్ చేయడం జరిగిందని, ఎంసిసి వైలేషన్ కింద 67 కేసులు బుక్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు వివిధ వర్గాల వారికి జిల్లా వ్యాప్తంగా 105 అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు వివరించారు. యువ సంకల్ప కార్యక్రమం కింద ఒంగోలు నగరంలో యూత్‌తో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని కల్లెకర్ తెలిపారు. ఓటర్లు నగదు, మద్యం పంపిణీ వంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్చగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

జిల్లా ఎస్.పి గరుడ్ సుమిత్ సునీల్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియల భాగంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడమైనదని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎలక్షన్ కమిషన్ వారి మార్గదర్శకాలు అనుగుణంగా కీలక పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్‌లు, కేంద్ర బలగాలతో అదన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని జిల్లాలో కొత్త ప్రణాళిక ప్రకారం నాలుగంచెల బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భాగంగా 263 రూట్ మొబైల్, 56 క్విక్ రెస్పాన్స్ టీములలో ఎస్సై స్థాయి అధికారి, 22 స్ట్రైకింగ్ ఫోర్స్ లో ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు, 9 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లో డిఎస్పి స్థాయి అధికారులతో పని చేస్తాయని వీటితోపాటు కారణంగా సిఆర్పిఎఫ్, బిఎస్ఎఫ్, తమిళనాడు పోలీస్ లు మరియు స్థానిక పోలీసులతో నుండి 20 మంది అసిస్టెంట్ కమాండెంట్ అధికారులతో క్విక్ రెస్పాన్స్ టీంగా అలాగే ఎఫ్ఎస్ టి, ఎస్ఎస్‌టి, పోలీసులతో నిరంతర అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహిస్తారు. జిల్లాలో ఎక్కడైనా ఎవరైనా అక్రమ మద్యం, డబ్బు, ప్రలోభపెట్టే వస్తువులు, ఎన్నికల నియమావళిని అతిక్రమించినట్లు సమాచారం తెలిస్తే సి-విజిల్ యాప్ ద్వారా, (లేదా) పోలీస్ డయల్ 112/100 ద్వారా (లేదా) 9121102266 వాట్సాప్ నెంబర్ ద్వారా సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. పోస్టల్ ఓటింగ్ పై ప్రత్యేక నిఘా వుందని, ఎవరైనా రాజకీయ పార్టీల ప్రలోభాలకు లోనై ఓటు వేసినట్లయితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్.పి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యు అధికారి శ్రీలత, కమాండ్ కంట్రోల్ రూము నోడల్ అధికారి వరకుమార్, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపుతోనే రాష్ట్ర అభివృద్ధి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని సిపిఐ,సిపిఎం పార్టీలు బలపర్చిన వేమూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బూరగ సుబ్బారావు అన్నారు. తన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం భట్టిప్రోలులో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాధనంతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూ దేశ సంపదను కొల్ల గొడుతున్నారని ఆయన ఆవేదన చెందారు.ఇండియా కూటమి అధికారం లోకి వస్తే అన్నదాతలకు రూ.2లక్షల వరకు రుణాలు రద్దు చేయడం జరుగుతుందన్నారు. వృద్దులకు, వితంతువులకు రూ.4వేలు, దివ్యాంగు లకు రూ.6వేలు పింఛన్ ఇస్తామని సుబ్బారావు తెలిపారు. పేదలకు రూ.5లక్షలతో ఇళ్ళు నిర్మిస్తామని ఆయన చెప్పారు.ప్రజాస్వామ్య పరిరక్షణ,దేశాన్ని కాపాడుకునేందుకు,రాష్ట్ర అభివృద్ధి కోసం ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వేమూరు నియోజకవర్గ శాసన సభ్యునిగా తనకు,బాపట్ల పార్లమెంటు నియోజక వర్గ అభ్యర్థి జె.డి.శీలం లకు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సుబ్బారావు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ,సిపిఎం నాయకులు గొట్టుముక్కల బాలాజీ, బండారు శ్రీనివాసరావు,వి. శ్రీనివాసరావు,మురుగుడు సత్యనారాయణ,వేములపల్లి వెంకట్రామయ్య,దీపాల సత్యనారాయణ,సుబ్బారావు, నాగరాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు నిజాంపట్నం ఏడుకొండలు,గౌస్ బేగ్, అనిల్,ప్రసాద్, స్వర్ణకుమారి,బేతాళ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 100 ఏళ్ల అల్లూరి శత వర్ధంతి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సూర్య లంక రోడ్‌లోని అల్లూరి సీతారామ రాజు విగ్రహానికి క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో 100 ఏళ్ల అల్లూరి శతవర్ధంతి ఘనంగా మంగళ వారం ఆయన విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. మంతెన ఆనంద గజపతిరాజు మాట్లాడుతూ 100ఏళ్ల భారత స్వాతంత్ర ఉద్యమంలో మన్యం విప్లవ పోరాటం ఒక మహోన్నత చరిత్రక ఘట్టం. ఆనాటి విప్లవ లక్ష్యాలే ఈనాటికి దోపిడీ, పీడన, అణిచివేత ఉన్నంతకాలం అల్లూరి సీతారామరాజు మన్యం విప్లవ జ్వాల రగులుతూ తెలుగుజాతికి స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. 100 ఏళ్ల అల్లూరి శతవర్ధంతి ఆ మహోన్నత మన్య వీరునికి జోహార్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో మంతెన ఆనంద గజపతి రాజు అధ్యక్షులు,కె. భాస్కర రాజు, జెడి.ప్రసాద్, కళ్ళం హరినాథ రెడ్డి, చాపల సుబ్రహ్మణ్యం,పఠాన్ రాజేష్, బెండపూడి రాధా, కోట వెంకటేశ్వర్ రెడ్డి,పి.శివాజీ రాజు,ఎం. విష్ణువర్ధన్ రాజు, కె. ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంపార్టీ అభ్యర్థుల విజయం కోరుతూ ఇంటింటి ప్రచారం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలో వారం 221 బూత్ పరిధిలో సూపర్ 6 కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో ను వివరించడం జరిగింది.ప్రతి ఇంటి వద్ద మహిళలకు మేనిఫెస్టో వివరాలను బూత్ కన్వీనర్ డొక్కు శ్రీనివాసరావు వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఈవీఎం నమూ నా,ఎంపీ అభ్యర్థి ఈవీఎం నమూ నాలను ప్రతి ఇంటికి వద్ద చూపించి వివరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం,జనసేన నాయకులు పాల్గొన్నారు.ప్రచారంలో పసుపులేటి పిచ్చియ్య,మద్దుల గోవిందరాజులు,ఆదిన తాండవ కృష్ణ,మద్దులవెంకట సుబ్బారావు, డొక్కు శివప్రసాద్, సోమేశ్వరరావు, కౌతరపు పార్థ సారధి, గొట్టుముక్కల కృష్ణవంశీ, బషీర్,కే వెంకటేశ్వరరావు, డొక్కు తిరుమలేషు తదితరులు పాల్గొన్నారు.



# ఆనంద్‌బాబు, కృష్ణ ప్రసాద్‌ల విజయం కోరుతూ చావలిలో ఇంటింటి ప్రచారం

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు మండలం,చావలి గ్రామం లో 8వ రోజైన మంగళవారం 119 బూత్ పరిధిలో సూపర్ 6 కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో ను వివరించడం జరిగింది. ప్రతి ఇంటి వద్ద మహిళలకు మేనిఫెస్టో వివరాలను బూత్ కన్వీనర్,మండల కన్వీనర్ లు వివరించారు.రైతులకు సంవత్సరానికి రూ 20,000పెట్టుబడి సాయం,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, అందించడం జరుగుతుందని దండే వెంకట సుబ్బారావు తెలిపారు.ప్రతి ఇంటి వద్ద ఈవీఎంలను చూపించి సైకిల్ గుర్తు పై ఓటు వేయాలని తెలిపారు. కుటుంబంలో విద్యనభ్యసించే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి సంవత్సరానికి 15000విద్యా కానుక అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం,జనసేన నాయకులు పాల్గొ న్నారు. వేమూరు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ దండే వెంకట సుబ్బా రావు,గోపాలం త్రినాథ్,లంకోజీ మల్లేశ్వర రావు,వెలివెల ఉపేంద్ర, లంకోజీ శ్రీనివాసరావు(శ్రీను),దాసరి శ్రీను, గోపాళం వంశీ, సుబ్బారావు, సాయి



కృష్ణ,చిన్న రెడ్డీయ్య, రాజకుమార్, తోట వెంకట సుబ్బారావు (వెంకటసుబ్బయ్య) తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల అనంతరం నవ్యాంధ్ర పునర్నిర్మాణం జరగాలి: కోట వెంకటేశ్వరరెడ్డి

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: వెదుళ్ళపల్లి చైతన్య భవన్లో జరిగిన సమావేశానికి రైతు సంఘం నాయకులు డివి రమణయ్య అధ్యక్షత వహించి మాట్లాడారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నవ్యాంధ్ర చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ 2014లో రాష్ట్ర విభజన జరిగినా అది అశాస్త్రీయంగా జరిగిందన్నారు. ఆంధ్ర రాష్ట్రం ప్రత్యేకంగా ఏర్పడి పది సంవత్సరాలు అవుతున్న ఆనాటి విభజన హామీలైన ప్రత్యేక హెూదా రాష్ట్రానికి రాలేదు, కనీసం ప్యాకేజీ కూడా లేదు, అమరావతిలో రాష్ట్ర రాజధాని నిర్మాణం జరగలేదు, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ రాలేదు మగరాజపట్నం ఓడరేవు, వైజాగ్- చెన్నై పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయలేదు విశాఖఉక్కు (ఆంధ్రులహక్కు) ప్రైవేటీకరణను ఆపలేకపోవడం, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించక పోవడం జరిగింది. ఆనాటి విభజన హామీలు ఒక్కటైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయలేదని కోట వెంకటేశ్వర రెడ్డి విమర్శించారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మరోసారి ఏపీకి అన్యాయం చేస్తే ప్రజలకు క్షమించరన్నారు. ఎన్నికల అనంతరం కేంద్ర, రాష్ట్రాలో ఏర్పడే ప్రభుత్వాలు తక్షణమే ఏపీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నిధులు కేటాయించి అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



చిత్తశుద్ధితో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని, కరువు ప్రాంతాలైన రాయలసీమకు ప్రత్యేక నిధులు ఇవ్వాలని, అమరావతి రాజధాని నిర్మాణం తక్షణమే జరగాలని నవ్యాంధ్ర చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మల రత్తయ్య, మిర్యాల సుబ్బారావు, రాగాల కార్తీక్ ఆసోదిశంకర్, మహమ్మద్ ఖాజా, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆస్తులకు కరువైన రక్షణ

### రైతాంగంలో తీవ్ర భయాందోళనలు



కొల్లూరు మేజర్‌న్యూస్ : కొల్లూరు మండల తాసిల్దార్ కి వినతి పత్రం అందజేస్తున్న రైతాంగం మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు మైనేని మురళీకృష్ణ, రోజు రోజుకి వెలుగులోకి వస్తున్న సమాచారంతో, తాత ముత్తాతలు, తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా సంక్రమించిన, స్వార్జితమైన, భూములు భవనాలు, ఇతర ఆస్తులపై యాజమాన్యపు హక్కులు, అతి సులువుగా అన్యాక్రాంతం అవుతాయని టిడిపి నాయకులు మురళీకృష్ణ తెలిపారు మరియు ఈ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ చట్టం ద్వారా రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఈ చట్టాన్ని వెంటనే ఆపేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మైనేని మురళీకృష్ణ, మున్నంగి విజయ్, గోగినేని వెంకటేష్, వెలువల శ్రీరాములు, ఎడ్ల శ్రీనివాస్, సూర్యదేవర సుధాకర్‌రావు, ఖమ్మం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మండలి చైర్మన్ షరీఫ్‌కి సన్మానం



కర్లపాలెం, మేజర్ న్యూస్: అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ఆధ్వర్యంలో మండలి మాజీ చైర్మన్ షరీఫ్ కు అబ్దుల్ కార్యాలయంలో పూలమాలలు, శాలువా లతో ఘనంగా సన్మా నించారు. ఫౌండేషన్ ఛైర్మన్, గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష, గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజి ,కనగాల బాబు, సయ్యద్ రఫి, షేక్ జానీ బాష, షేక్ గౌస్ ,పఠాన్ కరిముల్లా, సర్దార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు



## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత కల్పించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్:చందోలు గ్రామం, కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామాలలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి సోమవారం పరిశీలించారు. చందోలు గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కర్లపాలెంలోని పోలింగ్ కేంద్రాలను చూశారు. గత ఎన్నికలలో పరిస్థితులు, అనుభవాలపై ఆరా తీశారు. స్థానిక ఓటర్లతో మాట్లాడారు. స్వేచ్ఛగా మీ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు వెబ్ క్యాస్టింగ్, వీడియోగ్రఫీ చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇలాంటి కేంద్రాలపై సూక్ష్మ పరిశీలకుల నిఘా ఉంటుందని తెలిపారు. ఆయన వెంట తహసిల్దార్ కె.స్ఫూర్తి, తదితరులు ఉన్నారు.ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ ల వద్ద నిరంతర నిఘా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి అన్నారు. బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ లు, వెబ్ క్యాస్టింగ్ విధానాన్ని ఆయన పరిశీలించారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఏర్పాటైన రూములు, వాటి వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్ పనితీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఆయన వెంట జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఉప కలెక్టర్ లక్ష్మీకుమారి, పలు శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి వేడుకలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతి సంద ర్భంగా కర్లపాలెం మండలంలోని క్షత్రియులు పాలకేంద్రం సమీపంలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి అల్లూరి సీతారామరాజు సేవా సమితి కర్లపాలెం మండలం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. వెంకటరామరాజు, పి.హరి నాదరాజు, పి శివాజీ రాజు, ఎం నరేంద్ర, ఎం హరినాథరాజు, కే నాగరాజు, ముదునూరి రామరాజు, బేతాళం దీపు, బేతాళం వెంకటపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

# చిరునవ్వు మాటున చేదు అబద్ధాలు

**అబద్ధాలే ఏజెండాగా వైసీపీ.. నేతల ప్రచారం**

**నిన్ను నమ్మం జగన్ అంటున్న జనం**

**వైసీపీ అబద్ధలపై జనసేన మహేష్ ఫైర్**



రేపల్లె మేజర్‌న్యూస్: ఒక అబద్ధాన్ని పదేపదే చెప్పటం ,అదే నిజమని ప్రజలను నమ్మించటం వైసిపి నాయకులకు అలవాటుగా మారిందని జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ ధ్వజమెత్తారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అసత్య ప్రచారంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిక్కని చిరునవ్వు మాటున చేదు అబద్ధాలు మాట్లాడటం వైసీపీ నేతలు ఎజెండాగా మార్చుకున్నారని విమర్శించారు. లంచాలు లేకుండా పాలించామని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి ఇసుక, మద్యం, వ్యాపారాలలో పెద్ద ఎత్తున అవినీతి సొమ్ము దోచుకోలేదా అని ప్రశ్నించారు. సామాజిక సాధికారత యాత్రలు చేపట్టిన వైసీపీ నాయకులకు పట్టణంలో ఉన్న కాపులు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాహనంపై కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కు పట్టణ అధ్యక్షులకు చోటు కల్పించకపోవడం ఏంటని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో సెంటు స్థలం కూడా పేదలకు ఇవ్వలేదని మాట్లాడటం ముఖ్యమంత్రి హెూదాలో తగదని విమర్శించారు. టిడ్కో గృహాల పేరుతో రాష్ట్రంలో లక్షలాది మంది నిరుపేదలకు ఇళ్ల కట్టించారని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక టిట్కో గృహాలను నిర్వీర్యం చేసి పేదలకు గూడు కల్పించడంలో రాజకీయం చేశారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం 99 శాతం హామీలు అమలు చేశామని ఎలా చెప్తున్నారని ప్రశ్నించారు. సంపూర్ణ మద్యపాన నిషేధం చేశారా, జాబ్ క్యాలెండర్ ఇచ్చారా, ప్రత్యేక హెూదా తీసుకువచ్చారా, రాజధాని నిర్మాణం, పోలవరం నిర్మాణం పూర్తయ్యాయ అని ప్రశ్నించారు. 2019 ఎన్నికల్లో కూడా అబద్ధాలు, దుష్ప్రచారాలు చేసి అధికారంలోకి వచ్చారని, మరల అదే అబద్ధాలు అదే దుష్ప్రచారాలు పదేపదే చెప్పటంతో ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. సంక్షేమ పథకాలు ఇస్తున్నామంటున్న ప్రభుత్వం 23 పథకాలను తీసివేసిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. వాటిలో అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని ఎందుకు నిలిపివేశారని అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర అభివృద్ధికి విజన్ కలిగిన చంద్రబాబు నాయుడు యొక్క ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. అన్నివర్గాల ప్రజలు వైసీపీ పాలనలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు రోడ్డెక్కారని, అంగన్వాడీలు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, సర్వ శిక్ష అభియాన్ వివిధ వర్గాలకు చెందిన ప్రజలు తమ హామీలను అమలు చేయాలని ఆందోళన చేపట్టటం ప్రభుత్వ చేతగాని పాలన తీరుకు నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వాలు అమలు చేసిన పథకాల పేర్లను మార్చి వాటికి అనేక రకాల ఆంక్షలు పెట్టి అర్హులకు పథకాలు అందకుండా చేసిన ఘనత మీది కాద అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో 56 కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఒక్కరికి లబ్ధి చేకూర్చలేదని విమర్శించారు. ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో అరాచకాలు అబద్ధాలు తప్ప చేసిన అభివృద్ధి లేదని అన్నారు. అధ్వాన్న స్థితిలో గుంతలు పడిన రహదారులు, పురపాలక సంఘాల్లో చెత్తాచెదారం, పారుదల లేని డ్రెయిన్లు, దోమలతో అల్లాడుతున్న ప్రజానీకం, ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించలేని ప్రభుత్వం ప్రతిపక్షాలపై విషం చిమ్మే విధంగా అబద్దలు వల్లించటం ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు.

ఐదేళ్ల పాలల్లో ప్రజల ఆదాయం పెరగలేదని, ఖర్చులు నిత్య వసర సరుకులు ధరలు మాత్రం విపరీతంగా పెరిగాయని ఆరోపించారు. ఆస్తి పన్ను, చెత్త పన్ను పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలను విద్యుత్ చార్జీలు పెంచారని మండిపడ్డారు. యువతను మోసం చేసి గంజాయి డ్రగ్స్‌తో యువతను నాశనం చేశారని ఆరోపించారు. నాసిరకం మద్యంతో పేదల జీవితాలు నాశనం చేశారని చెప్పారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాద్ ను గెలిపించాలని కోరారు.

# ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ చట్టం రద్దు చేయాలని టీడీపీ నాయకుల వినతి



కర్లపాలెం ,మేజర్ న్యూస్: ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయాలని కర్లపాలెం టీడీపీ పార్టీ నాయకులు రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన భూ యాజమాన్య హక్కు చట్టం %-% 2022 లోని పలు ప్రతిపాదనల దుష్పరిణామాలతో రాష్ట్ర రైతాంగం మొత్తం తీవ్ర భయాందోళనలకు లోనైంది. వీటికి సంబంధించి రోజు రోజుకి వెలుగులోకి వస్తున్న సమాచారంతో తాత ముత్తాతలు, తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా సంక్రమించిన, స్వార్జితమైన భూములు, భవనాలు, ఇతర ఆస్తులపై ప్రస్తుత యాజమాన్య హక్కులు అతి సులువుగా అన్యాక్రాంతం కానున్నాయన్న సమాచారం అన్ని వర్గాల రైతులను తీవ్ర కలవరానికి, అశాంతికి గురిచేసింది. టైటిల్ రిజిస్ట్రేషన్, ల్యాండ్ అపిలేట్ అథారిటి ల నియామక సూత్రాలు, వివాదాల రిజిష్టర్ నిర్వహణ, యాజమాన్య హక్కుల వివాదాల పరిష్కారంలో సివిల్ కోర్టుల పాత్రను పూర్తిగా తొలగించటం, రిజిస్ట్రేషన్ కు సంబంధించిన ఒరిజనల్ పత్రాలను యజమానులకు అందించకపోవటం, హైకోర్టులోనే అంతిమ పరిష్కారానికి చూపిన మార్గంతో సగటు రైతుకి దూరం కానున్న న్యాయం, కోర్టుకు వెళ్లాలన్నా సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలన్న నియమం వంటి ప్రధాన అంశాలకు సంబంధించి ఈ చట్టంలోని ప్రతిపాదనలు తర తరాలుగా కొనసాగుతూ వస్తున్న యజమానుల ప్రయోజనాలకు పూర్తిగా నష్టం కలిగించేలా ఉన్నాయి. ఈ చట్టంలో ప్రతిపాదించిన వ్యవస్థాగత ఏర్పాట్లకు సంబంధించిన నియమాలు అధికార పార్టీ కనుసన్నల్లో నడుచుకునే అధికారులకు పూర్తి అధికారాలు సంక్రమింపచేసి, తద్వారా యాజమాన్య హక్కులను అతి సులువుగా అన్యాక్రాంతం చేసే విధంగా ఉన్నాయి.ఈ చట్టంలోని ప్రతిపాదనలను నిశితంగా పరిశీలిస్తే భూములు, భవనాలు, ఇతర ఆస్తులు ప్రస్తుతం అనుభవంలో ఉన్న యజమానుల చేతుల్లో నుంచి వైసీపీ నేతల పరం చేసేందుకు కుట్ర జరిగినట్లుగా కనిపిస్తోంది. కేంద్ర నీతి ఆయోగ్ ప్రతిపాదనలకు పూర్తి భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని రూపొందించటానికి పూనుకోవటం ఈ చట్టాన్ని రూపొందించటంలోని దురుద్దేశాన్ని ఎత్తిచూపుతోంది. ఇది పూర్తిగా రైతాంగ వ్యతిరేక చట్టం. ఈ చట్టాన్ని తక్షణమే రద్దుచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు వై భూపతిరావు ,మాజీ జడ్పీటీసీ గుంపుల కన్నయ్య ,సీనియర్ న్యాయవాది బెజ్జం వెంకటేశ్వర్లు ,పి.చంద్రశేఖర్ రెడ్డి, పి.గాంధీ, అంగిరేకుల ఏడుకొండలు ,పేరలి దనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం చంద్రబాబు నాయుడుకే సాధ్యం:అనగాని కమల



రేపల్లె మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ చంద్రబాబు నాయుడుకే సాధ్యమని ఎమ్మెల్యే సోదరి డాక్టర్ అనగాని కమల అన్నారు. రాష్ట్రంలో అరాచక పాలనను అణిచి వేసేందుకు ఎన్డీఏ కూటమి ఏర్పడిందన్నారు. మండలంలోని కారుమూరు గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. సూపర్ సిక్స్ కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేస్తూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి అభ్యర్థి ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్‌ని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని భావించిన యువత పెద్ద ఎత్తున పార్టీలోనికి రావడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అరాచకం అణిచివేతలు అక్రమం అన్యాయాలు తప్ప అభివృద్ధి లేదని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దోచుకోవటం దాచుకోవడం తప్ప అభివృద్ధి లేదన్నారు. వైసిపి పాలకులు అభివృద్ధిని మరిచి, అవినీతి అరాచక పాలన సాగించారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో సైకో పాలనను తరిమికొట్టేందుకు టిడిపి, జనసేన బిజెపి కూటమిగా ఏర్పడి ప్రజల పక్షాన పోరాడుతున్నాయని చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కారుమూరు సర్పంచ్ గుడి రమాదేవి అంకసుబ్బారావు పరిటాల యువసేన అధ్యక్షులు దండమూడి ధరణి కుమార్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్‌లో పటిష్ట భద్రత

రేపల్లె మేజర్‌న్యూస్: ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేల పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రంజిత్ భాష తెలిపారు. మంగళవారం మండలంలోని పేటేరు గ్రామంలో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును ఉపయోగించుకు నేందుకు తగిన భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం ఏ.బి.ఆర్ డిగ్రీ కళాశాలలో ఎన్నికల సంబంధించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరుగు ఆర్డిఓ కార్యాలయమును పరిశీలించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునెల తగిన బందోబస్తు చర్యలను తీసుకోనున్నట్లు తెలిపారు. ఓటు హక్కు కలిగిన వారందరూ ఎన్నికల్లో తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించు కోవాలన్నారు. చాలా ఏరియాల్లో ఎన్నికల సందర్భంగా నిర్వహించిన పోలింగ్ తక్కువ పోలింగ్ శాతం నమోదు అవుతుం దన్నారు. పోలింగ్ శాతం పెంచడానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు ఏలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటును స్వేచ్ఛయుత వాతావరణంలో వేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ హేలా షారోన్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# బాపట్లలో వికలాంగులకు ప్రత్యేక భవనం ఏర్పాటుకు కృషి:నందిగం



బాపట్ల టౌన్ మేజర్ న్యూస్:వికలాంగుల భవిష్యత్తు కోసం మేము సిద్ధం సభను బాపట్ల టీటీడీ కళ్యాణ మండపంలో నిర్వహించగా ఆ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా విచ్చేసిన బాపట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోన రఘుపతి మాట్లాడుతూ సిఎం జగనన్న ప్రభుత్వంలో ఇంటి వద్దనే వాలంటీర్ల వ్యవస్థ ద్వారా పింఛన్లు, అనేక సంక్షేమ పథకాలు అందినాయని అలాగే బాపట్లలో వికలాంగుల కోసం ప్రత్యేక భవనాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో బాపట్ల వైసీపీ ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్ మాట్లాడుతూ బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ స్థాయిలో వున్న అర్హులైన వికలాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్ళు తదితర ఉపకరణాలన్నీ అందిస్తామని తెలియజేశారు. మరి అలాగే 2024 లో మళ్ళీ జగనన్న ప్రభుత్వం ద్వారా బాపట్ల లో వికలాంగుల ప్రత్యేక భవనం కోసం నిధులు ఏర్పాటుచేసి 6 నెలల్లో వికలాంగుల భవనం నిర్మాణానికి కృషి చేస్తామని తెలియజేశారు.ఈ సందర్భంగా బాపట్ల జిల్లా వైసీపి దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య మాట్లాడుతూ వికలాంగుల కుటుంబాలు అందరం కలసి మే 13 వ తేదీన జరుగబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి మూడోసారి బాపట్ల ఎమ్మెల్యేగా కోన రఘుపతిని, రెండోసారి బాపట్ల ఎంపీ గా నందిగం సురేష్ ని భారీ మెజారిటీతో గెలిపించుకుని మళ్ళీ సిఎం గా జగనన్న ను చేసుకోవటానికి మేమందరమూ సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.

# వార్డు సభ్యుడు ఇస్మాయిల్‌తో పాటు 50 కుటుంబాలు టిడిపిలో చేరిక



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్:మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామపంచాయతీ 12వ వార్డు సభ్యులు సయ్యద్ ఇస్మాయిల్, మరో 50 కుటుంబాల వారు మంగళవారం వద్ద మాజీమంత్రి ఆనందబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.వేమూరు తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి ఆనందబాబు వారందరికీ పార్టీ కండువాలు మెడలో వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం పంచాయితీ కి నిధులు ఇవ్వక పోవటంతో గ్రామ వార్డులలో అభివృద్ధి పనులు చేయలేకపోయామన్నారు.పంచాయతీలను నిర్వీర్యం చేసిన వైసీపీ ప్రభుత్వం లో ఇమడ లేక తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికితమ వంతు కృషి చేస్తామన్నారు. పార్టీలో రఫీఉల్లా బేగ్,నూరుల్లా,కపిల్ బేగ్, సుభాని తదితరులు చేరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి తునుగుంట్ల సాయిబాబా, వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఊసా రాజేష్,గ్రామ పార్టీ అధ్యక్షుడు కుక్కల వెంకటేశ్వరరావు,డొక్కు శ్రీనివాసరావులు, ఇంతియాజ్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాగుంట, దామచర్లను కలిసిన ఆకుపాటి





పామూరు, మేజర్‌న్యూస్: ఎన్డీయే కూటమి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనువాసులు రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్దన్ రావులను పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ కలిశారు. మంగళవారం ఒంగోలులోని మాగుంట, దామచర్ల క్యాంపు కార్యాలయాల్లో మర్యాద పూర్వకంగా వారిని కలిసి బొకే అందజేసి సత్కరించారు. ఈ నెల 13న జరుగబోయే ఎన్నికల్లో టిడిపి అఖండ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని ఎన్నికలకు సమయం దగ్గర పడింది కాబట్టి అందరూ కలిసికట్టుగా పని చేసి అఖండ మెజారిటీ సాధించేందుకు కృషి చేయాలని ఆకుపాటికి సూచించారు. ఈ కార్యక్రమంలో కోలా ప్రభాకర్ నాయుడు, గాడి మహేంద్ర, షేక్. అఫ్రిద్, కటకం భాను, తదితరులు పాల్గొన్నారు.

# తెదేపాతోనే గిరిజన సంక్షేమం

## గిరిజన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే గొట్టిపాటి





అద్దంకి, మేజర్ న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వంలో గిరిజనుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నాగులపాడు రోడ్డు లని కామేపల్లి కళ్యాణ మండపం నందు గిరిజన ఆత్మీయ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లా ఎస్టి విభాగం అధ్యక్షులు తిరుమల శెట్టి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన దారా నాయక్ మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా పాదయాత్ర చేసిన సమయంలో ప్రజలకు ముద్దులు పెట్టిన జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత పిడి గుద్దులు గుద్దారన్నారు. ఎస్సీలకు గతంలో ఉన్న అనేక సంక్షేమ పథకాలు రద్దు చేశారని గిరిజనులకు జగన్మోహన్ రెడ్డి చేసిన మోసాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో ఉచిత విద్యుత్ పథకం,గిరిపుత్రిక కళ్యాణ పథకం,గిరిజన యువతికి పెళ్ళి పీటలపైనే 50 వేలు రూపాయలు ఆర్థిక సహాయం. యన్.టి.ఆర్. విద్యోన్నతి,అంబేద్కర్ విదేశీ విద్యాపథకం,గిరిజన అటవీ హక్కుల చట్టం,నైపుణ్య శిక్షణాభివృద్ధి,గృహ నిర్మాణాలకు రూ.50 వేలు నుండి లక్షరూపాయలు వరకు ఆర్థిక సహాయం, N.S.T.FDC పథకం ద్వారా ఇంటర్నెట్ సెంటర్స్, టెంట్ హౌస్, డైరీ ఫామ్స్, ఇన్నోవా కార్లు, బొలేరా వాహనాలు, ట్రాక్టర్లు, లారీలు ఇచ్చి స్వయం ఉపాది కల్పన.మత్స్యశాఖ ద్వారా 90% రాయతీతో సైకిళ్ళు, వలలు,టి.వి.యస్ మోటార్ సైకిళ్ళు,పడవలు,ఆటోలు, 4 చక్రాల వాహనాలు అందజేత,భూమి కొనుగోలు పథకం,గిరిజనులకు 50 సం?లకు వృద్ధాప్య ఫించను, 35 సంవత్సరాలకు ఒంటరి మహిళా పించను ఇవ్వడం జరిగిందన్నారు.యస్.టి. సబ్ ప్లాన్ నిధులతో రోడ్లు, త్రాగునీరు, విద్యుత్ లాంటి మౌళిక సదుపాయాలు కల్పన,పరిశ్రమలు స్థాపించుటకు యస్.టిలకు 35 శాతం, మహిళా పారిశ్రామిక వేత్తలకు 45శాతం రాయితీలు అందిజేసి,స్పెషల్ డి.యస్.సి ఫర్ ట్రైబల్స్,గిరి నెట్ పథకం,ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్స్, ఆశ్రమ పాఠశాలలు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. 2019లో వచ్చిన జగన్ ప్రభుత్వం ఈ పథకాలు అన్నింటిని రద్దు చేసి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసిందని, జరిగిన అన్యాయం గురించి తెలుసుకుని ఈనెల 13న జరుగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా తేనేటి కృష్ణ ప్రసాద్ లను గెలిపించాలని కోరారు.

## ఇంటింటి ప్రచారంలో సౌజన్య

### - కందుకూరుపట్టణం, వివిపాలెంలో విస్తృత ప్రచారం

### - ఇంటూరి కిమద్దతుపలుకుతున్న ప్రజలు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య కందుకూరు లోని 17వ వార్డు, వలేటివారిపాలెం మండలం కాకర్లవారిపాలెం,



చుండి, అయ్యవారిపల్లి గ్రామాల్లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గంగా పార్వతి సమేత శ్రీ మార్కండేశ్వర స్వామి, శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదం పొందారు. తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాలకు అండగా ఉంటుందని, నియోజకవర్గ అభివృద్ధి, యువత భవిష్యత్తు, ఉపాధి అవకాశాలు కావాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి నాగేశ్వరరావు, పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను గురించి ఓటర్లకు వివరిస్తూ ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.



ఈ ప్రచార కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసులు, పట్టణ కోశాధికారి కొత్తూరి సుధాకర్, మాలకొండ దేవస్థానం ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి, చెరువుపల్లి సాంబశివ రావు, అనిల్ కుమార్, హనుమంతరావు, కామినేని మల్లికార్జున్, ఇరపని లక్ష్మయ్య, గువ్వల నరసింహారావు, మాలాద్రి, చొప్పరబ్రహ్మయ్య, ఇరపని కళ్యాణ్, అనిల్, కిష్టయ్య, బొమ్మినేని రమేష్, తిరుమలశెట్టి కోటేశ్వరరావు, నరసింహారావు, బిజెపి రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ జొన్నాదుల రాఘవయ్య, బిజెపి పట్టణ అధ్యక్షులు మన్నేపల్లి వరప్రసాదరావు, కోట కిషోర్, షేక్ మస్తాన్ వలి, అవ్వారి ముసలయ్య, నవ్వులూరి రాజేష్,తుమ్మ హను మంతరావు, మోధడుగు కుమార్, తాతా లక్ష్మీనారాయణ, రామకృష్ణ, కాకుమాని ప్రవీణ్ కుమార్, డేగల మహేష్, తోట సురేష్, నాగిశెట్టి సురేష్, పసుపులేటి శివకుమార్, కార్తీక్, పృధ్వి, సుధాకర్, యానాది, ప్రసాద్, మీరయ్య, సుబ్బయ్య, లక్ష్మణ్, షేక్ అహ్మద్, శ్రీనివాసులు, మణి, నరసింహా,తోట లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ కామాక్షి నాయుడు,పట్టణ మహిళా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముచ్చు లక్ష్మీ రాజ్యం, కల్లూరి శైలజ, దార్ల రాజ్యలక్ష్మి, పట్టణ కమిటీ మహిళలు పాల్గొన్నారు.

## ఇంటూరికి బ్రహ్మరథం పట్టిన చెర్లోపాలెం

### - భారీగా టిడిపిలోకి చేరిన పలు కుటుంబాలు





కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. గ్రామగ్రామాన యువ నాయకుడు ఇంటూరి నాగేశ్వరరావు కు అపూర్వ స్వాగతం లభిస్తుంది. మంగళవారం కాగుటూరు పంచాయతీ లోని చెర్లోపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారం సంబరంగా జరిగింది. టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు కు ఆ గ్రామ వాసులు బ్రహ్మరథం పట్టారు. ఎండను సైతం లెక్కచేయకుండా గ్రామస్థులు ప్రచార ర్యాలీలో భారీగా పాల్గొన్నారు. అడుగడుగునా మహిళలు హారతులు పట్టి ఘనంగా ఇంటూరికి స్వాగతం పలికారు. యువకులు నృత్యాలు, కేరింతల నడుమ గ్రామంలో భారీ ర్యాలీ జరిగింది. ముందుగా గ్రామంలోని పలు దేవాలయాలలో నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రచారంలో భాగంగా గ్రామంలోని పలు ముఖ్యమైన కుటుంబాలు వైసిపిని వీడి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు. అనంతరం ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ నేను మీ పక్కనే ఉన్న బడేవారిపాలెం వాసిని అర్థరాత్రి అయిన మీకు అందుబాటులో ఉండే వ్యక్తిని అని చెప్పారు. మీ ఆప్యాయత చూస్తుంటే కాగుటూరు పంచాయతీలో భారీ మెజారిటీ వస్తుందని తెలిపారు. చెర్లోపాలెం గ్రామంలో అంబేద్కర్ కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేస్తామన్నారు. శాశ్వత మంచినీరు, కాలువలు నిర్మాణం పనులు ప్రభుత్వం వచ్చిన వెంటనే చేపడతానని హామీ ఇచ్చారు. మే పదమూడున జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి జనసేన, బీజేపీ ఉమ్మడి టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు నన్ను మా ఇద్దరిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. గ్రామ నాయకులు బూసి రంగయ్య, మద్దులూరి బ్రహ్మయ్య, మాజీ సర్పంచ్ కొణిదెల నాగులు, మద్దులూరి పేరయ్య, మద్దులూరి వెంకటేశ్వర్లు, పూరి మిట్ల మాధవరావు ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు గ్రామ సీనియర్ నాయకులు మహిళలు యువకులు మద్దులూరి అనిల్ మద్దులూరి శ్రీనాధ్, గోపి, గోవింద్, కోటి, శంకర్, రమేష్, హరిబాబు, కసుకుర్తి లక్ష్మి, నారాయణ, దామవరపు సుబ్బారావు పాల్గొన్నారు.

## వెంకటాద్రిపాలెంలో వైసీపీ ఖాతాక్లోజ్

### - ఇంటూరికి ఘనస్వాగతం పలికిన గ్రామస్థులు





కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాద్రిపాలెంలో వైసిపి ఖాతా ముగిసినట్లు కనిపిస్తోంది. ఇప్పటికే టిడిపికి కంచుకోటగా ఉన్న ఆ గ్రామంలో మిగిలిన వైసీపీ నేతలు కార్యకర్తలు తెలుగుదేశం గూటికి చేరారు. మంగళవారం ఉదయం వెంకటాద్రిపాలెం గ్రామంలోకి ఎన్నికల ప్రచారానికి వచ్చిన నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. మాజీ శాసనసభ్యులు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం, పార్టీ నాయకురాలు ఉన్నం నళినీదేవి, నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ ఘట్టమనేని హరిబాబు, పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు సహ పలువురు నేతలు హాజరయ్యారు. అంతకుముందు పార్టీ నేతలకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.
నాగేశ్వరరావు మాట్లాడుతూ తనను ఆదరిస్తున్న వెంకటాద్రిపాలెం గ్రామస్తులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. ఈనెల 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన జిల్లెల్లమూడి వెంకటేశ్వర్లు, మల్లికార్జున, కొండయ్య, వెంకటేశ్వర్లు, శ్రీను, మనోహర్, గుత్తా మల్లికార్జున, మాల్యాద్రి, రాములు, శ్రీను, ఉన్నం బాలకృష్ణ, మందాడి రామకృష్ణ, ఇంకా భారీ సంఖ్యలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు రావూరి రామకోటయ్య, పార్టీ నాయకులు ఘట్టమనేని సుబ్బారావు, ఏడుకొండలు, రావూరి కొండయ్య, జిల్లెల్లమూడి మాధవరావు, ఘట్టమనేని మురళి తదితరులు పాల్గొన్నారు.

# చుండూరులో ఆనందబాబు విస్తృత పర్యటన





చుండూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గం చుండూరు మండలం "చినపరిమి"గ్రామంలో మాజీ మంత్రి,టిడిపి ప్యోలిట్ బ్యూరో సభ్యులు, వేమూరు నియోజక వర్గ కూటమి బలపరిచిన అభ్యర్థి నక్కా ఆనందబాబు ఎన్నికల ప్రచారం మంగళవారం చిన పరిమిలో కోలాహాలంగా జరిగింది. భారీ జనసందోహం మధ్య అడుగ డుగునా ఆనంద బాబుకు జనం నీరా జనాలు,మహిళా మణులు హారతుల తో,పార్టీ అభిమానులు గజమాలతో సత్కరించి,ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ,నేను వేమూరు నియోజకవర్గంలో 3సార్లు పోటీ చేసి,రెండు సార్లు గెలుపొందాను. ఇప్పుడు 4 వ సారి మీ ముందు కు వచ్చాను.నా మీద 3 సార్లు పోటీ చేసిన వ్యక్తి 6 నెలల క్రితం నియోజకవర్గం వదలి పారిపోయాడన్నారు.మీరు గమనించండి ఎక్కడ నుండో వచ్చిన వ్యక్తి ని ఇక్కడ పోటీ కి పెట్టారు.నేను ఎప్పటికి మీ వాడిని మీ మధ్య వుండే వ్యక్తి ని,అంతా బాగుంటే 5 వ సారి కూడా వేమూరు నియోజకవర్గం నుండే పోటీ చేస్తాన న్నారు. అధికారంలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి చేతగాని తనంతో పెన్షన్‌లు ఇవ్వలేక చంద్రబాబు నాయుడు మీద నెపంవేసి మాట్లాడుతున్నా డన్నారు. సచివాలయం సిబ్బంది 11 మంది వుంటారు.ఒక్కో గ్రామంలో 300 నుంచి 400 పెన్షన్ దారులు ఉంటారని.వారికి సచివాలయం సిబ్బంది చేత ఇప్పించలేడా?అని ఆనందబాబు ప్రశ్నించారు. ఈ గ్రామాల లో నేను వున్నప్పుడు చేసిన అభివృద్ధి తప్పితే కొత్త గా చేసింది ఏమి లేదు.మిగిలిపోయిన పనులను అధికారంలోకి వచ్చిన 3 నెలల లోపు పూర్తి చేస్తానని తెలిపారు. మన జిల్లాలో ఏర్పాటు చేసిన రాజధానిని నాశనం చేసాడని చదువుకున్న పిల్లలు చెప్పండి మీకు పరీక్షలలో ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏది అంటే మీరు వ్రాయగలరా? అని ఆనందబాబు అన్నారు. పెన్షన్ ను రూ 3 వేలు చేస్తానని చెప్పి విడతల వారిగా పెంచడానికి 4 సంవత్సరాలు పట్టిందని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ 4 వేలు పెన్షన్ పెంచి ఇంటి వద్దకే పెన్షన్ ఇస్తామ న్నారు. బీసీలకు 50 సంవత్సరాలకు పెన్షన్ అందిస్తామని ఆనంద బాబు తెలిపారు. దళితుల కు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కుల ను కాలరాశాడన్నారు.అంబేద్కర్ విదేశీ విద్య పేరు తీసివేసి జగన్ పేరు పెట్టుకున్నాడన్నారు. దళితుల కోసం ప్రవేశపెట్టిన 27 పథకాలను రద్దు చేసాడన్నారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మందికి అమ్మ ఒడి ఇస్తానని చెప్పి ఇంట్లో ఒక్కరికే ఇచ్చాడన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పిదప ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతూ ఉంటే అంతమందికి రూ 15 వేలు అందిస్తామన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా మాతో కలిశారని,రాబోయే రోజుల్లో ఉమ్మడి కార్యాచరణతో పరిపాలన సాగిస్తామన్నారు. మే 13వ తేదిన జరుగు ఎన్నికల లో సైకిల్ గుర్తు పై ఓటు వేసి నన్ను,ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాదును అఖండ విజయం చేకూర్చాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గం జనసేన సమన్వయకర్త ఊసా రాజేష్, చుండూరు మండల గ్రామాలలోని తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సైకో జగన్‌ని గద్దె దించే శక్తి మహిళలదే : గొట్టిపాటి ఝాన్సీ





పంగులూరు, మేజర్‌న్యూస్: జగన్ రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడి, వైయస్సార్సీపీని గద్దె దించే శక్తి మహిళల కే ఉందని అద్దంకి ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ సతీమణి గొట్టిపాటి ఝాన్సీ అన్నారు. మండల కేంద్రం పంగులూరు గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా సతీమణి గొట్టిపాటి ఝాన్సీ మంగళవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పంగులూరు విచ్చేసిన గొట్టిపాటి ఝాన్సీకి తెలుగుదేశం పార్టీ నాయకులు మహిళలు హార తులు పట్టి ఘన స్వాగతం పలికారు. ముందుగా స్థానిక వినాయక స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి గొట్టిపాటి ఝాన్సీ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో మహిళలకు చేకూరే లబ్ధిని వివ రిస్తూ ప్రచారం నిర్వహించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో అద్దంకి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా గొట్టిపాటి రవికుమార్ ను,బాపట్ల ఎంపీ అభ్యర్థిగా టి కృష్ణ ప్రసాద్ ను భారీ మెజారిటీతో గెలిపించి అద్దంకి నియో జకవర్గ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు అవ్వాలని అన్నారు.

ఈ సందర్భంగా గొట్టిపాటి ఝాన్సీ మాట్లాడుతూ అయిదేళ్ల జగన్ రెడ్డి అరాచక పాలనతో ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేసిన వైకాపాను గద్దె దించే శక్తి మహిళలకే ఉందని తెలిపారు. తెలుగుదేశం పార్టీతోనే మహిళలకు న్యాయం జరుగుతుందని అన్నారు .టిడిపి 'మహాశక్తి' పథకాల ద్వారా మహిళల కోసం నాలుగు కార్యక్రమాలు అమలు చేయనుందని ,ప్రతి మహిళకు నెలకి రూ.1500, ఇంట్లో పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి సంవత్సరానికి రూ.15000, 'దీపం' పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం అందిస్తారని తెలిపారు. ప్రతి ఇంటికి కుళాయి సౌకర్యం కల్పించి సురక్షితమైన మంచినీళ్లు కల్పిస్తామన్నారు. డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు అంద జేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలను మహాశక్తులుగా తీర్చిదిద్దడమే తెలుగుదేశం పార్టీ విధానమని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాచిన చెంచు ప్రసాద్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్ , మాజీ గ్రామ సర్పంచ్ బాచిన నీరజ శ్రీనివాసరావు ,మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు గొట్టిపాటి వెంకటరత్నకుమారి, మాజీ వైస్ ఎంపీపీ రావూరి సుభాషిని, పార్టీ నాయకులు బాచిన శ్రీనివాస రావు, బాచిన చౌదరి బాబు, జాగర్లమూడి సుబ్బారావు (జెకెసి), రామాంజనేయులు, తాళ్లూరి రామాంజనేయులు, గ్రామ అధ్యక్షులు బాచిన త్రివేణి బాబు, కుర్ర వెంకట్రావు,మేడ సుబ్బారావు, చిలుకూరి కోటయ్య, స్థానిక మహిళలు, తెలుగు యువత, టిడిపి, జనసేన, బిజెపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి జరగాలంటే అనగాని గెలవాలి

### హీరో నారా రోహిత్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి జరగాలంటే ఉమ్మడి అభ్యర్థి శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ భారీ మెజార్టీతో గెలవాలి అని హీరో నారా రోహిత్ అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బలుసులు పాలెం, మెట్ట గౌడ్ పాలెం గ్రామాలలో ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఆయనతో పాటు హీరో నారా రోహిత్, కమెడియన్ స్టార్ రఘు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా రోహిత్ మాట్లాడుతూ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు అవసరం ఉంది ఈ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో దౌర్జన్యాలు అక్రమాలు అన్యాయాలు పెరిగిపోయాయి అని ఆయన అన్నారు. రేపల్లె నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి జరగాలంటే మీరంతా సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఉమ్మడి అభ్యర్థి శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైసీపీని ఇంటికి పంపే సమయం వచ్చింది:అనగాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఇంటికి పంపటానికి సిద్ధంగా ఉన్నారని ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని ఆరంభక ఎస్సీ కాలనీ, కామినేని వారి పాలెం, బలుసుల పాలెం, మెట్ట గౌడ పాలెం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నవరత్నాల పథకాలతో అన్ని వర్గాల వారిని మోసం చేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ భూములు వైసీపీ నాయకులు కబ్జాలు చేస్తున్నారు, ప్రభుత్వ భూములు చాలక భూ చట్టం అనే కొత్త జీవో తెచ్చి మన భూములను కూడా కబ్జా చేయాలని చూస్తున్నారు. ఈ వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాల్సిన సమ యం వచ్చింది కావున సైకిల్ గుర్తుపై ఓటేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపిం చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, జనసేన పార్టీ అధ్యక్షులు సురేష్ ఉపాధ్యక్షులు పృధ్వి,, బిజెపి నాయకులు కందుల చంద్రమౌళి, పి కృష్ణ ప్రసాద్, బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాత ఏడుకొండలు, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమారస్వామి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు దివి రాంబాబు, క్లస్టర్ ఇంచార్జ్ ఎం ఆర్ కె మూర్తి, కేసన రామకృష్ణ గౌడ్, నాగుల నరేంద్ర, పి శ్రీనివాస్ రెడ్డి, వి శ్రీనివాసరావు, పులి కొండలు, వేము సోమయ్య, మేము మోహన్ బాబు, ముత్తయ్య, గాదే సాంబశివరావు, ఈ ఊరి దుర్గాప్రసాద్, బులగాని సుబ్బారావు, పేట వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, కొనకాల రవికుమార్, గోపాలం చంద్రం, పేరం శంకర్ బాబు, షేక్ మస్తాన్‌వలి, కాటూరి శ్రావణ్, శివమతయ్య తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్రవర్మకు భారీ నీరాజనం, పూల వర్షం



కర్లపాలెం,మేజర్‌న్యూస్:ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మకు కర్లపాలెం ఎం వి రాజుపాలెం లో భారీ నీరాజనాలు ,పూల వర్షం ను ప్రజలు కురిపిం చారు. విజయోత్సవ ర్యాలీని తలపించేలా ఎన్నికల ప్రచారంను నిర్వహించారు.ఎన్నికల తేదీ సమీపిస్తోన్న కొద్దీ బాపట్ల నియోజకవర్గ టీడీపి, బీజేపీ, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు తన ప్రచారంలో మరింత జోరు, అంతకు మించిన జోష్ ని పెంచారు . అందుకు తగ్గట్టుగానే ప్రజల నుంచి మంచి మద్ధతు లభిస్తోంది, బాపట్ల నియోజకవర్గంలో మునుపెన్నడూ లేనంత జోష్ తో పసుపు సైనికులు పనిచేస్తున్నారు. ఎలాగైనా? ఈ సారి బాపట్ల స్థానాన్ని తెలుగు దేశం పార్టీ కూటమి కైవసం చేసుకోవాలని, ప్రతి ఒక్క కార్యకర్త పని చేస్తున్నారు. గత ప్రభుత్వంపై వ్యతిరేకత కొంతుంటే? వేగేశన నరేంద్ర వర్మ రాజు గతపదేళ్లుగా ప్రజలకు చేసిన సేవాకార్యక్రమాలు, ఆయన ద్వారా బాగుపడిన ఎన్నో జీవితాలు ఇలా చెప్పు కుంటూ పోతే వేగేశన గెలుపుకు చాలా సమీకరణాలు సానుకూలంగా కనబడుతున్నాయి. తెలుగు దేశం పార్టీ రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలు, ఎన్ డీఎ రూపొందించిన మేనిఫెస్టో, అన్నింటికీ మించి స్థానిక సమస్యలపై వేగేశన నరేంద్ర వర్మ రాజు స్పందించే తీరు ఇవన్నీ ఆయన గెలుపుకు సానుకూల అంశాలుగా మారుతున్నాయి, ఎంపీ రాజుపాలెం, కర్లపాలెం గ్రామాలలో వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రచారం జోరుగా సాగింది. ప్రజల నుండి వేగేశన చేపట్టిన ప్రచారానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ స్థానిక సమస్యలపై స్పందిస్తూ ఏ ప్రాంతంలో అయితే ప్రచారం కోసం తిరిగే క్రమంలో సమస్యలను గుర్తించారో? ఎమ్మెల్యేగా తిరిగొచ్చి ఆ సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తానన్నారు. వృద్ధులకు నాలుగు వేల రూపాయల పెన్షన్ తో పాటు దివ్యాంగులకు నెలకు ఆరువేల పెన్షన్, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, రైతులకు ఏటా, ఇరవై వేల పెట్టుబడి సాయంతో పాటు నిరుద్యోగ యువత కోసం ఇరవైలక్షల ఉద్యోగాల కల్పన, లేని పక్షంలో మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి కల్పించేందుకు తెలుగు దేశం పార్టీ అన్ని ఏర్పాట్లను చేసిందన్నారు ప్రజల జీవితాల్లో సమూలమైన మార్పులు తెచ్చేందుకే జనసేన, బీజేపీ, టీడీపీలు కూటమిగా ఏర్పడ్డాయన్నారు. చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధించడం నూటికి నూరుశాతం పక్కా అని, అలాగే వేగేశన నరేంద్ర వర్మరాజు అనే నేను బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా, తెన్నేటి కృష్ణ ప్రసాద్ బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీగా గెలిచి ఈ ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు, ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా తెన్నేటి కృష్ణ ప్రసాద్ గారిని సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు వై భూపతిరావు , జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, వసంతరెడ్డి ,పిట్టు చంద్రశేఖర్ రెడ్డి, అట్ల శ్రీనివాసరెడ్డి ( బైరాగి ), గుంపుల కన్నయ్య ,బెజ్జం వెంకటేశ్వర్లు, సయ్యద్ రఫి ,పఠాన్ అహ్మద్ బాష ,మాజీ కో ఆప్షన్ సభ్యులు బాష ,షేక్ బాజి జనసేన బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయన బీజేపీ నాయకులు షేక్ కరిముల్లా ,అట్ల వెంకట కృష్ణారెడ్డి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# టిడిపి పాలనతోనే బీసీల అభివృద్ధి సాధ్యం: మాజీ మంత్రి ఆనందబాబు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యత నిచ్చి అన్ని రంగాలలో అభివృద్ధి చెందటానికి తెలుగుదేశం కృషి చేస్తుందని, చేనేత వర్గాల అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి,తెలుగుదేశం పార్టీ ప్యోలిట్ బ్యూరో సభ్యులు, వేమూరు నియోజక వర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నక్కా ఆనంద్‌బాబు అన్నారు.మండల కేంద్రమైన భట్టిప్రోలు లో మంగళవారం పద్మశాలీయ కళ్యాణమండపం లో జరిగిన భట్టిప్రోలు మండల పద్మశాలీయ సంఘ ఆత్మీయ సమావేశానికి వేమూరు నియోజ కవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జున రావు అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆనందబాబు మాట్లాడుతూ తెలుగు దేశం ప్రభుత్వంలో చంద్రబాబనాయుడు ముఖ్యమంత్రిగా బీసీలకు, అందున నేతన్నలకు ప్రత్యేకప్రాధాన్యత నిచ్చి పెద్దపీట వేశారని అంతేకాకుండా పార్టీపరంగా, ప్రభుత్వపరంగా నామినేటెడ్ పదవులలో ప్రధాన పదవులు ఇచ్చి రాజకీయంగా బీసీ వర్గాలను తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి చేసినట్లు ఆయన పేర్కొన్నారు.వివిధ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి ఆర్థిక చేయూతనిచ్చి అభివృద్ధి చేసిన ఘనత టిడిపికే దక్కుతుందని,ప్రస్తుత వైసిపి ప్రభుత్వ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి బీసీలను మోసం చేసి,ఉన్న కార్పొరేషన్లకు నిధులు ఇవ్వకుండా కేవలం ఓటు బ్యాంకుగా వాడుకొని బీసీలకు ద్రోహం చేసినట్లు ఆయన తెలిపారు.వెనుకబడిన వర్గాల నాయకులను బెదిరించి అక్రమంగా కేసులు నమోదు చేయించి భయభ్రాంతులకు గురి చేయటం జరిగిందన్నారు.రానున్న కూటమి ప్రభుత్వంలో 50 ఏళ్లకే నేతన్నలకు ప్రభుత్వ పరంగా పింఛన్ అందుతుందన్నారు. నేతన్నలకు అధిక



ప్రాధాన్యతనిచ్చిన టిడిపికి ప్రతి బీసీ సోదరుడు అండగా నిలబడి రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం,జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టే విధంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులమైన నన్ను,ఎంపీ అభ్యర్థిగా బాపట్ల నుంచి పోటీ చేస్తున్న తెన్నేటి కృష్ణ ప్రసాద్ ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన కోరారు. అధ్యక్షత వహించిన బట్టు మల్లికార్జున రావు పలువురి చేనేత నాయకులు సమస్యలపై ప్రసంగించారు. సమావేశంలో ఆప్కో మాజీ డైరెక్టర్ దివి రాంబాబు, వేమూరు నియో జకవర్గ జనసేన సమన్వయకర్త ఊసా రాజేష్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా,మాచర్ల నాగరాజు,వంగర వీరయ్య, దీపాల శివప్రసాద్, వక్కడాల ఆనంద్,జొన్నాదుల వెంకటేశ్వరరావు, గొట్టుముక్కల లెనిన్ అధిక సంఖ్యలో చేనేత నాయకులు, చేనేత కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.



## ముస్లిం మైనారిటీ ఆత్మీయ సమావేశం

భట్టిప్రోలు,మేజర్ న్యూస్:మండల కేంద్రమైన భట్టిప్రోలులో ముస్లిం మైనారిటీ ఆత్మీయ సమావేశం మంగళవారం జరిగింది. ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి,పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కాఆనంద బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో గత ప్రభుత్వాలలో లేని విధంగా మైనార్టీ ల మీద దాడులు, దౌర్జన్యాలు జరిగాయన్నారు.జగన్ వల్ల మోసపోయిన వర్గాల్లో ముస్లిం మైనారిటీ లు ప్రథమ స్థానంలో ఉంటారని,తెలుగుదేశం ప్రభుత్వం లో మైనారిటీల కోసం ఏర్పాటుచేసిన అన్ని పథకాలు జగన్ రద్దు చేసారన్నారు. బీజేపీతో లోపాయకారి ఒప్పందం ద్వారా మైనారిటీ లకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన అన్ని బిల్లులకు మద్దతు తెలిపి,ఇక్కడ మాత్రం మైనారిటీ పక్షపాతి అని వేదాలు వల్లిస్తున్నారన్నారు. వైసిపి వాళ్ళు చేసే దుష్ప్రచారం నమ్మవద్దని,మళ్ళీ మోసపోవద్దని,ముస్లిం మహిళలు కూడా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకొని ఈ దుర్మార్గపు ప్రభుత్వాన్ని గద్దె దింపాలని,ప్రతి మైనారిటీ సోదరుడు విజ్ఞతతో ఆలోచించి మే 13 న జరిగే ఎన్నికల్లో ఎంఎల్ఏ అభ్యర్థిగా నన్ను,ఎంపీ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌ని సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కుక్కల వెంకటేశ్వరావు, జనసేనా నియోజకవర్గ సమన్వయకర్త ఊసా రాజేష్‌తో పాటు మత పెద్దలు సయ్యద్ ఫరూఖ్,జిలానీ, హాబీబుల్లా, ఇబ్రహీం బేగ్,ఇస్మాయిల్ బెగ్, సయ్యద్ కలాం, మున్వర్(ఎన్నారై ),ఇర్ఫాన్ బెగ్, కౌసర్, సోహల్, సమీర్, బషీర్,మక్బూల్,జహీర్,తో పాటు మైనారిటీ సోదరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

## తెలుగు ప్రజలకు గుర్తింపు తెచ్చిన పార్టీ తెలుగుదేశం



కర్లపాలెం, మేజర్ న్యూస్.తెలుగు ప్రజలకు గుర్తింపు తెచ్చేందుకు మాజీ ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని మాజీ మండలి చైర్మన్ షరీఫ్ అన్నారు.కర్లపాలెం టీడీపీ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించాలన్నదే యన్‌టి రామారావు ఆశయమన్నారు. తెలుగు దేశంపార్టీ ఏర్పడ్డాకే తెలుగు ప్రజలలో రాజకీయ చైతన్యం ఏర్పాదన్నారు. అనంతరం వైసీపీ నుంచి మోహిద్దీన్, కరిముల్లా, షేక్ బాజీలు టీడీపీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు వై.భూపతిరావు, మాజీ జడ్పీటీసీ గుంపుల కన్నయ్య, సీనియర్ న్యాయవాది బెజ్జం వెంకటేశ్వర్లు, పి.చంద్రశేఖర్‌రెడ్డి, పి.గాంధీ, అంగిరేకుల ఏడు కొండలు, పేరలి దనుంజయ్,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష ,గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజి ,సయ్యద్ రఫి ,గఫూర్ ,జిలాని ,ఖాజా మోహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌లోకి ఎఫికాన్ కీటకనాశిని

ఒంగోలు, మేజర్‌న్యూస్: మార్కెట్‌లోకి ఆక్సాలియస్, యాక్టివ్‌తో ఎఫికాన్ కీటకనాశిని వచ్చింది. పరిశ్రమల్లో మొట్టమొదటిదైన గుచ్చి తిను, రసం పీల్చు పురుగులును సమర్ధవంతంగా నియంత్రించేందుకు వినూత్నమైన కార్యాచరణ పద్ధతితో ప్రత్యేక శ్రేణి కెమిస్ట్రీని (ఐఆర్‌ఏసి గ్రూప్ 36) అందిస్తుంది. ఇవాళ ప్రారంభించబడిన బిఎఎస్‌ఎఫ్ కొత్త కీటకనాశిని ఎఫికాన్‌తో భారతీయ రైతులు ఈ సవాళ్ళను అధిగమించవచ్చు. ప్రపంచ వ్యాప్తంగా రైతులకు సహాయపడే కీటకనాశిని పోర్టుఫోలియోను అభివృద్ధి చేయాలన్న మా లక్ష్యానికి సపోర్టు చేస్తుంది. భారతీయ పరిశ్రమకు, వ్యవసాయానికి సహాయపడటానికి వాళ్ళ సామర్థ్యాన్ని గరిష్టం చేసేందుకు బిఎఎస్‌ఎఫ్ కట్టుబడివుంది. రసం పీల్చు కీటకాల్లో నవీకరణలతో నిరోధకత ను అదుపు చేస్తూ మెరుగైన దిగుబడులు సాధించేందుకు అధునాతన పరిష్కారాలకు ప్రవేశసౌలభ్యం కలిగివుండటానికి భారతీయ రైతులు అర్హులని డా.మార్కో గ్రొజ్‌దానోవిక్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ స్ట్రాటజిక్ మార్కెటింగ్, బిఎఎస్‌ఎఫ్ అగ్రికల్చరల్ సొల్యూషన్స్ తెలిపారు.

## యువతకు ఓటు హక్కుపై అవగాహన

దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో ఓటర్లకు ఓటింగ్ పై అవగాహనకు యువ సంకల్ప ర్యాలీని నిర్వహించారు. దర్శి నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి లోకేశ్వర రావు, దర్శి, తాళ్లూరు, ముండ్లమూరు ఎంపిడిఓలు హనుమంత రావు, యుగ కీర్తి రెడ్డి, శంకరరావు,ఎక్సైజ్ సిఐ సుందర రామయ్య, ఎ.పి.ఓ కల్యాణి, సచివాలయం సిబ్బంది, ఎన్.ఆర్.జి.ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను, ఇంటర్మీడియట్ స్ట్రాంగ్ రూంను పరిశీలించిన జిల్లా పోలీస్ అబ్జర్వర్



దర్శి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా పొదిలి, దర్శి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పలపాడు, రాజంపల్లి, తూర్పు వీరాయపాలెం లోని పలు పోలింగ్ కేంద్రాలను మంగళవారం పోలీస్ అబ్జర్వర్ హసీబ్ ఉర్ రెహమాన్ సందర్శించి ఆయా కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు, భౌగోళిక పరిస్థితులు, మౌలిక సదుపాయాలు, ఇతర అంశాలను పరిశీలించి అక్కడ తీసుకోవలసిన భద్రతా చర్యలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు తెలియ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు పారదర్శకంగా, సజావుగా జరగడానికి పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు, బారికేడింగ్, ఇతర ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పోలీసులు సమర్థవంతంగా తమ విధులు నిర్వహించాలన్నారు. దర్శి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబధించి దర్శిలోని ఎపి మోడల్ స్కూల్‌లో ఈవీఎంలు భద్రపరిచిన ఇంటర్మీడియట్ స్ట్రాంగ్ రూములను పోలీస్ అబ్జర్వర్ సందర్శించి అక్కడ భద్రత ఏర్పాట్లులను, స్ట్రాంగ్ రూమ్ ముందు, చుట్టూ సీసీ కెమెరాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద గార్డ్స్‌ను తనిఖీ చేసి తగిన సూచనలు తెలియచేశారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల నిర్వహణ పూర్తయ్యే వరకు భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలన్నారు. పోలీస్ అబ్జర్వర్ వెంట దర్శి డిఎస్పీ అశోక్ వర్ధన్, దర్శి సీఐ షమీముల్లా, పొదిలి సీఐ మల్లికార్జున, పొదిలి ఎస్సై కోటయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బసవపురం ఎస్‌సి కాలనీ 15 కుటుంబాలు టిడిపిలో చేరిక

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: జగన్ మీద నమ్మకం లేకనే టిడిపిలో చేరుతున్నట్లు బసవ పురం ఎస్‌సి కాలనీ వాసులు తెలిపారు. బసవాపురం గ్రామం ఎస్‌సి కాలనీలోని 15కుటుంబాలు వైసిపిని వీడి దర్శి నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆ గ్రామానికి చెందిన భవనాసి ప్రభుదాసూ, గంగవరపు దానయ్య, గంగవరపు నాగమణి, గంగవరపు ఏసు, గార్నిపూడి ముసలయ్య, బసవాపురం గ్రామ టిడిపి నాయకులు సందాడి పెద్ద సుబ్బారావు, ఏలూరి సుబ్బారావు, సందాడి గోవిందు, మోతుకూరి గురవయ్య ఆధ్వర్యంలో టిడిపి పార్టీలో చేరారు.



## దొడ్డిచింతల్లో, ముప్పాలపాడు పంచాయతీల్లో మంజు భార్గవి ఇంటింటా ప్రచారం

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొడ్డిచింతల, ముప్పలపాడు పంచాయతీలలో వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి దద్దాల మంజు భార్గవి ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నే ముఖ్యమంత్రి కావాలని కాబట్టి అందరూ తప్పనిసరిగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలానే ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి కనిగిరి నియోజకవర్గం వైసీపీ శ్రేణులు అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఈవీఎం నమూన పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గయం సావిత్రి రెడ్డి మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలంటే మళ్ళీ జగనే రావాలి ప్రతి అవ్వ తాత పింఛన్ ఇంటి వద్దనే తీసుకోవాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నకు గిఫ్ట్‌గా ఇవ్వలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగన్ పాలనకు స్వస్తి పలుకుదాం

### సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేసిన గురజాల



పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిందేనని శ్రీ కుమ్మర శాలివాహన సంఘం అధ్యక్షులు గురజాల శ్రీనివాసులు ప్రజాపతి అన్నారు. తెలుగుదేశం పార్టీ కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపు మేరకు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం మండలంలోని బొట్లగూడూరు పంచాయతీలోని కమ్మవారి పాలెం గ్రామంలో టిడిపి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13న జరుగు ఎన్నికలలో ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గురజాల శ్రీనివాసులు ప్రజాపతి, సర్పంచ్ ఎర్రగొర్ల బాల, కోటపాటి నరసింహారావు, వార్డు నంబర్ గుర్రం రమణయ్య, గుర్రం రాజమ్మ, ఆడుసుమల్లి చెంచయ్య, ఈశ్వరమ్మ, వలేపు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో హరికుమారి



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ టీడీపి జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ సతీమణి వేగేశన హరి కుమారి నరేంద్రవర్మరాజు విజయాన్ని కాంక్షిస్తూ చెరువు జమ్ములపాలెం, జమ్ములపాలెం, గోపాపురం, పూండ్ల ప్రాంతాలలో విస్తృత ప్రచారం చేశారు. స్థానిక సమస్యలపై సత్వరమే పరిష్కార మార్గాలు చూపుతారని టీడీపి సంకీర్ణ కూటమి అధికారంలోకి రాగానే ప్రతి సమస్యను పరిష్కరించి తీరుతారని వేగేశన నరేంద్రవర్మ రాజు తరపున ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపి, బీజేపీ, జనసేన పార్టీల స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జగన్ అరాచక పాలనకు చరమగీతం పాడదాం

- మాజీ ఎమ్మెల్యే గరటయ్య
- గొట్టిపాటిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి
- రానున్నది ఉమ్మడి కూటమి ప్రభుత్వం



పంగులూరు, మేజర్‌న్యూస్: ఎమర్జెన్సీ రోజులను తలపించేలా నియంత్రత్వ పాలన చేసిన జగన్ రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడుదామని అద్దంకి మాజీ శాసనసభ్యులు, బాపట్ల పార్లమెంట్ ఎలక్షన్ కోఆర్డినేటర్ బాచిన చెంచు గరటయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రం పంగులూరులోని ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అవినీతి అరాచక విధ్వంస పాలకుడు జగన్ రెడ్డి అని అన్నారు . మూడు రాజధానులు అని మోసం చేసి రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిపారన్నారు. రోడ్లు పరిశ్రమలు అభివృద్ధి లేకుండా రాష్ట్రాన్ని మూడు దశాబ్దాలు జగన్ వెనక్కి తీసుకువెళ్లాడన్నారు. కక్షపూరితంగా రాజకీయాలు చేసి ప్రతిపక్ష నాయకుల పై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయించడం సిగ్గుచేటు అన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం కోసమే బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీలు ఏకమై ఉమ్మడి కూటమి ఏర్పాటు చేసిందన్నారు. నియంత్రత్వ పాలన నుండి రాష్ట్రాన్ని రక్షించాలన్న భావితరాలు అభివృద్ధి చెందాలన్నా చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి అవసరమన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గురించి వ్యక్తిగత దూషణలు దిగడం బాధాకరమన్నారు. పవన్ కళ్యాణ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రశ్నిస్తే , దానికి సమాధానం చెప్పలేక మూడు పెళ్లిళ్లు ముగ్గురు పెళ్ళాలు అని వ్యక్తిగతంగా దూషించడం సిగ్గుచేటు అన్నారు. కొరిసపాడు రిజర్వాయర్ పూర్తి అయితే 20 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని అది అసంపూర్తిగా ఉందని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి జగన్ కు 40 సార్లు పైగా వినతి పత్రాలు అందించామని కానీ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రామకూరు సాగునీటి సమస్యపై మంత్రి అంబటి రాంబాబు న కలిసి 5 లక్షల గ్రాంటు మంజూరు చేయాలంటే అది కూడా చేయలేని పరిస్థితిలో రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు ఉన్నారన్నారు. బటన్ నొక్కడం తప్పితే రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమన్నారు. ప్రజలంతా అవినీతి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు . రాష్ట్రంలో అఖండ మెజారిటీతో కూటమి ప్రభుత్వం ప్రభంజనంలా రాబోతుందన్నారు. అద్దంకిలో ఎమ్మెల్యేగా గొట్టిపాటి రవికుమార్ ను, బాపట్ల ఎంపీగా టి. కృష్ణ ప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అందరూ కలిసి సమన్వయంతో పనిచేసి పంగులూరు మండలంలో 4000 మెజారిటీ తేవాలని సూచించారు. 25 వేల మెజారిటీతో అద్దంకి ఎమ్మెల్యేగా గొట్టిపాటి రవికుమార్ ని గెలిపించాలన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన ల్యాండ్ చట్టం వల్ల ప్రజల సంపాదించిన ఆస్తులకు రక్షణ లేదన్నారు. అధికార పార్టీ నాయకుల చేతుల్లో మీ ఆస్తులు ఉండబోతున్నాయని ఏ రాష్ట్రంలోని ఈ చట్టాన్ని ఆంధ్రలో అమలు చేసి మీ ఆస్తులకు హక్కు రక్షణ లేకుండా జగన్ చేస్తున్నాడన్నారు. జగన్ రెడ్డి బొమ్మతో పాసుబుక్కులు ఇవ్వడం దారుణం అన్నారు. ఈ విషయాలన్నీ కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం చేసి జగన్ గద్దెదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బాచిన చెంచు ప్రసాద్, మాజీ మండల కన్వీనర్ యర్రం శ్రీనివాసరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు రావూరి రంగారావు , నాయకులు చిలుకూరి వీరరాఘవయ్య, బాచిన నాగార్జున, షేక్ సుభాని, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో టిడిపి రోడ్ షో విజయవంతం





వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రసాద్ నగర్ కొత్తపేట మూడు రోడ్ల సెంటర్ రోశయ్య కాలనీ వడ్డె సంఘం నందు రోడ్ షో నిర్వహించిన చీరాల తెలుగుదేశం పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ పాల్గొన్నారు. రానున్న ఎన్నికలలో చీరాలలో గెలుపే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను, బీసీ డిక్లరేషన్ ద్వారా వచ్చు ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చీరాల ఎమ్మెల్యేగా నాకు, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్‌కు మీ అమూల్య మైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మధుబాబు, తేలప్రోలు నాగేశ్వరరావు, సురగాని లక్ష్మి, రామయ్య అడ్డగడ్డ, కారంపూడి పద్మిని, గూడూరు శివరాంప్రసాద్ భాగ్యలక్ష్మి, తెదేపా, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## ముత్తుముల సమక్షంలో 10 కుటుంబాలు చేరిక

గిద్దలూరు, మేజర్‌న్యూస్:పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో బేస్తవారిపేట



మండలం, జేసీ అగ్రహారం గ్రామ టీడీపీ నాయకులు పందనబోయిన గంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో గ్రామంలోని 10 కుటుం బాలు వైసీపీని వీడి తెలు గుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికీ టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో పంచాయతీలో అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీలో చేరిన దొడ్డి చెన్నారెడ్డి, షేక్ మదార్ వలి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంగణ ఎంపికల్లో శ్రీగౌతమి ప్రతిభ

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: శ్రీగౌతమి డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చామని ప్రిన్సిపాల్ సిహెచ్ వరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిహెచ్ వరప్రసాద్ మాట్లాడుతూ బెంగుళూరు ఎక్స్-జినై సాఫ్ట్ కంపెనీ వారు రియాక్ట్ జెఎస్ ఫ్రెంటెడ్ డెవలపర్ ఉద్యోగం కోసం శ్రీగౌతమి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో



ఎంపికలు నిర్వహించారన్నారు. బీఎస్సీ కంప్యూటర్ విభాగం నుంచి 87 మంది విద్యార్థులకు ముఖాముఖి నిర్వహించగా 15 మందికి ఉద్యోగాలు వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. ప్రతిభ కనబర్చి ఉద్యోగాలను అంది పుచ్చుకున్న విద్యార్థులను డైరెక్టర్ ఎం.వి. అభినందించారు. డిగ్రీ స్థాయిలో విద్యార్థు లకు మల్టీనేషనల్ కంపెనీలో ఉద్యోగాలు రావడం చీరాలలో శ్రీగౌతమి డిగ్రీ కళాశాలకే సాధ్యమైందని ప్రిన్సిపాల్ వరప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో వి శ్రీనివాసరావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర సంక్షేమానికి ఉమ్మడి కూటమి రావాలి

చీరాల, మేజర్ న్యూస్: రాష్ట్ర సంక్షేమానికి ఉమ్మడి కూటమి అధికారంలోకి తప్పక రావాలని ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం స్థానిక ప్రసాద్‌నగర్, కొత్తపేట మూడు రోడ్ల సెంటర్, వడ్డెర కాలనీ, రోశయ్యకాలనీలలో రోడ్ షోను నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యేగా నన్ను,



బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ను, ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబునాయుడును ప్రజలందరూ గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధుబాబు, తేలప్రోలు నాగేశ్వరరావు, సూరగాని లక్ష్మి, రామయ్య అడ్డగడ్డ, కారంపూడి పద్మిని, గూడూరు శివరాంప్రసాద్, భాగ్యలక్ష్మి తదితర టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఎన్నికల ప్రచారంలో నాగార్జున

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: గడప గడపకు మన జగనన్న ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని మంగమూరు గ్రామంలో మంగళవారం వైయస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగు నాగార్జున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగమూరు గ్రామ వైఎస్ఆర్సీపీ నాయకులు అబ్బూరి శంకర రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రచార రథంపై గ్రామంలో వీధి వీధికి తిరుగుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా చేయాలని లేకుంటే ఇప్పుడు వస్తున్నటు వంటి సంక్షేమ పథకాలు



అమ్మవడి, ఆసరా, చేయూత, రైతు భరోసా, వంటి పథకాలు ఆగిపోయే ప్రమాదం ఉందన్నారు. మీరందరూ ఈనెల 13వ తారీకు జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సంతనూతలపాడు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నన్ను, బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌ని అఖండ మెజార్టీతో గెలిపించాలని మంత్రి నాగర్జున కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ దుంపా చెంచి రెడ్డి, వైసీపీ నాయకులు తానిపర్తి వెంకా రెడ్డి, ఎస్‌కె అల్లి సాహెబ్, తేళ్ళ వీరభద్రరావు, మాజీ సర్పంచ్ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్థి ఉగ్ర సమక్షంలో పలువురు చేరిక

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని వి.బైలు గ్రామానికి చెందిన పలువురు గ్రామ మాజీ సర్పంచ్ యన్.సి.మాలకొండయ్య అధ్వర్యంలో



ఉమ్మడి కూటమి టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహా రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. సోమవారం రాత్రి కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు పార్టీలో చేరిన ఆవుల ఏడు కొండలు యాదవ్, పలువురికి కండువాలు వేసి ఆహ్వానించి రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపుకోసం కష్టపడి పనిచేయాలని రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరికి తగిన గుర్తింపు ఉంటున్నట్లు తెలిపి పార్టీలో చేరిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వి.బైలు మాజీ సర్పంచులు యన్.సి.మాలకొండయ్య, సారె వెంకటసుబ్బయ్య, నాయకులు దొరతిరపతయ్య, టి.గోపి, నారాయణ పలువురు మండల నాయకులు ఉన్నారు.

## దుష్ట పాలనకు చమర గీతం పాడండి

- ఎన్నికల ప్రచారంలో మాజీ ఎంపీపీ పువ్వాడి తిరుపతమ్మ

పామూరు, మేజర్‌న్యూస్: వైసీపీ దుష్ట పాలనకు చమర గీతం పాడాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని మాజీ ఎంపీపీ పువ్వాడి తిరుపతమ్మ పిలుపునిచ్చారు. టిడిపి ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపుమేరకు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని దాదిరెడ్డిపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి టిడిపి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఐదేళ్ల వైకాపా పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పువ్వాడి తిరుపతమ్మ



మాట్లాడుతూ జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అధోగతి పాలయిందన్నారు. వైసీపీ పాలనలో పేద మధ్య తరగతి కుటుంబాలు చాలా ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ఈ ప్రభుత్వ పాలనలో ఏ వర్గానికి న్యాయం జరగలేదని కేవలం వైసీపీ నాయకులే లబ్ది పొందారన్నారు. సాధారణ ప్రజలు బ్రతకడమే చాలా కష్టంగా మారిందన్నారు. మే 13న జరుగు సార్వత్రిక ఎన్నికలలో కనిగిరి టిడిపి ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరావు రెడ్డిలకు రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ను గెలిపించుకోవడం చాలా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో వీరభద్రాపురం సర్పంచ్ పువ్వాడి జయమ్మ, పువ్వాడి వెంకట లక్ష్మమ్మ, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కల్లూరి తిరుపతయ్య, వింజం కొండయ్య (ఎమ్మెల్యే), అబ్బూరి శేషయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించండి




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జగనన్న సంక్షేమ ప్రభుత్వానికి ప్రజలు ఆశీర్వదించి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, కనిగిరి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ లకు ఫ్యాన్ గుర్తుమీద ఓటువేసి గెలిపించాలని కనిగిరి మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు సోదరుడు కదిరి పార్ధసారథి, వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణం ఎస్సీకాలనీలో వైసీపీ ఎన్నికల ప్రచారంలో కదిరిపార్ధసారథి పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను కలుసుకుని ముఖ్యమంత్రి జగనన్న సంక్షేమ పాలనలో వైసిపి ప్రభుత్వం అర్హతకలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు మంజూరు చేసి అవినీతి రహిత సంక్షేమపాలన అందించి అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారని అదేవిధంగా రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం లక్ష్యంగా పనిచేసి ఇచ్చిన ప్రతిహామీని అమలుచేసి పారదర్శక పాలన అందించినట్లు రానున్న ఎన్నికల్లో బడుగుబలహీన వర్గాలకు చెందిన దద్దాల నారాయణను కనిగిరి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా సహృదయుడు అయిన చెవిరెడ్డిభాస్కరరెడ్డిని ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా ప్రజలు ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని ప్రజలకు తెలిపారు.ఈసందర్భంగా ఇటీవల వైసిపి అధిస్థానం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో సంక్షేమపాలన కొనసాగింపుకు వైసిపిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్ధసారథి, వైసీపీ జిల్లాటియుసి అధ్యక్షుడు మేకలబాలు, ఎంపిటిసి యం.వి.పెద్దన్న, నాయకులు తిరుమలశెట్టి శివాజీ, జిలకర నారాయణమూర్తి, బోయిన జానీ, తోటఅశోక్, పులిమి ఆదినారాయణ, దిబ్బమడుగు రమణయ్యబ్రదర్స్, ఇర్లవీరాంజనేయులు, సంగిశెట్టి వాసు, రాధాకృష్ణ, ఖాజా, వెంకటరామిరెడ్డి, బి.కొండయ్య,రఫీ, యస్.మధు, పెద్దన్న, రాజా, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆమంచిని ఎమ్మెల్యేగా గెలిపిద్దాం

చీరాల, మేజర్ న్యూస్: మాజి శాసన సభ్యుడు అయిన ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్‌కు రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపిద్దామని మల్లెల బుల్లిబాబు ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆమంచి కృష్ణమోహన్ మున్సిపాలిటీ పరిధిలోని 10 వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లెల బుల్లిబాబు ఆధ్వర్యంలో మాజి మున్సిపల్ కౌన్సిలర్ తనయుడు అయిన ఆకురాతి రేవంత్ ఆత్మీయ సమావేశంలో పాల్గొని దామర్ల శ్రీలక్ష్మి, ఆకురాతి పద్మావతి, పిట్టు, గాంధీ రెడ్డి, విజయ్ రెడ్డి, తిరుపతమ్మ, సమీరా, రజీయ బేగం, వడ్డె పార్వతి, పసుమర్తి అరుంధతి, ఫణిదపు రమాదేవి, సింగరేసు రవి, చింతకింద రాణి తదితరులతో కలిపి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారందరికీ ఆమంచి కృష్ణమోహన్ పార్టీ కండువా కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చుండూరి వాసు, షబ్బీర్, మల్లెల విజయ్, దార్ల శాస్త్రి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



## పుట్టవారిపాలెం, పాత మాగులూరు గ్రామాలలో పర్యటించిన హనిమీరెడ్డి

సంతమాగులూరు, మేజర్ న్యూస్: మండలంలోని పొట్ట వారి పాలెం గ్రామంలో అద్దంకి వైసిపి ఇంచార్జ్ పాణ్యం హని మీ రెడ్డి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు రానున్న ఎన్నికలలో అసెంబ్లీ అభ్యర్థిగా తనను పార్లమెంట్ అభ్యర్థిగా నందిగామ సురేష్ ను గెలిపించాలని కోరారు రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పథకాలు ముందుకు సాగాలంటే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ప్రజలకు వివరించారు అనంతరం పాత నాగులూరు గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట కైపు మహేష్ రెడ్డి సచిమణి సుష్మ సీనియర్ వైసీపీ నాయకులు ఓరుగంటి కోటిరెడ్డి స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.



## వైసీపీ నుండి కాంగ్రెస్‌లోకి వలసలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చల్లారెడ్డి పాలెం పంచాయతీ గ్రామస్తులు మంగళవారం ఆమంచి కృష్ణమోహన్ నివాసంలో ఆమంచి కృష్ణమోహన కలిశారు. ఈ సందర్భంగా వారు మీరు ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధిని గమనించి వైసీపీ నుండి కాంగ్రెస్‌లోకి వస్తున్నట్టు మనస్ఫూర్తిగా వస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్‌లోకి వచ్చిన వారిలో అతిన వెంకట్రావు, నక్కల వెంకటరావు అతిన ఎర్ర శీను, పిట్టు నాగబాబు, వడ్లమూడి శ్రీనివాసరావు, గొల్లపల్లి వెంకట్రావు, గడ్డం సుబ్బారావు, ఎల్లాడి రాజశేఖర్, చాట్ల ఏసుబాబు, గొల్లప్రోలు పెద్దన్న, చిన్నబాబు, గొర్ల శ్రీనివాసరావు, నక్కల వెంకయ్య, గవిని గోవిందు, గొల్లప్రోలు శ్రీనివాస్ రావు పింజర శ్రీనివాసరావు, వెంకటరావు, సిహెచ్ నాగ, చాట్ల వెంకటరావు, సలీం, పిట్టు శ్రీనివాస్ రావు, గుంటూరు రాజేష్, అతిన కృష్ణ, పైనం రాఘవ, చీరాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆమంచి కృష్ణ మోహన్‌ని నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చీరాల కాంగ్రెస్ అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ సాధారంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. ఆమంచి విజయానికి మా సహకారం అందిస్తామని ఈ సందర్భంగా వారు పలికారు.

## వైసీపీ అధికారంలోనే ప్రజా సంక్షేమం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోనే ప్రజా సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు అన్నారు. స్థానిక ఐటీసీ అండ్ ఐఎల్‌టీడీ వద్ద ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కరణం వెంకటేష్ బాబు ఐటసీ కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్ బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా నన్ను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను, ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన రెడ్డికి మరో సారి విజయం చేకూర్తి అధికారం అప్పగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## గరటయ్య రాకతో దొడ్డవరం గ్రామ ప్రజల ఆత్మీయ పలకరింపు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని మద్దిపాడు మండలం, దొడ్డవరం గ్రామ ముఖ్య నాయకులతో సమావేశమై ఎన్నికలు సమీపిస్తున్నవి కాబట్టి అనుసరించవలసిన వ్యూహంపై తగు సూచనలు చేస్తూ ఎటువంటి విభేదాలు లేకుండా గ్రామ నాయకులు అందరూ సమిష్టిగా కలసికట్టుగా పనిచేసి తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ బలపరిచిన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎన్ విజయ్ కుమార్‌ని, పార్లమెంట్ అభ్యర్థి తేనేటి కృష్ణ ప్రసాద్‌ని అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా అద్దంకి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, బాపట్ల పార్లమెంట్ టీడీపీ ఎన్నికల కోఆర్డినేటర్ డా.బాచిన చెంచు గరటయ్య కోరారు.



## వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలినేని, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డిలను గెలిపించాలి

### - రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వైసిపి పార్టీని ఆదరించి, వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఎం.షంషీర్ ఆలీ బేగ్ ఓటర్లకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మంగళవారం ఒంగోలు పట్టణంలోని రాష్ట్ర హజ్ కమిటి డైరెక్టర్ బాషాతో కలసి ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అలీ బేగ్ మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో మైనారిటీలకు అగ్ర తాంబూలం ఇచ్చారని అన్నారు. అందులో భాగంగా నామినేటెడ్ పదవుల్లో 50 శాతం అట్టడుగు వర్గాలకు,అందులో ముఖ్యంగా మైనారిటీలకు 13 కార్పొరేషన్ చైర్మన్లు, అలాగే నాలుగు ఎమ్మెల్సీ, ఈనెల 13వ తేదీ జరగబోవు ఎన్నికల్లో 7 ఎమ్మెల్యే ఎమ్మెల్యేల టికెట్లను మైనారిటీలకు కేటాయించడం జరిగిందని అన్నారు. మైనారిటీల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు, అలాగే రాజకీయంగా ఉన్నత స్థాయిని కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు ఒక్క ఏపీలో జరుగుతున్నాయని, దీనంతటికీ కారణం ముఖ్యమంత్రి జగన్ పేదలపై ఉన్న అభిమానం మాత్రమేనని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడే ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఎంపీ అభ్యర్థి భాస్కర్ రెడ్డిలను ఈ నెల 13వ తేదీ జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా అట్టడుగు వర్గాల పేదలకు అందాలంటే తిరిగి వైసిపి పార్టీ అధికారంలోకి రావడం మినహా మరొక గత్యంతరం లేదని అన్నారు. గతంలో రాజకీయ పార్టీలు మైనారిటీలను కేవలం ఓట్ బ్యాంకు గానే చూశాయని, అయితే మొట్టమొదటిసారిగా అందుకు భిన్నంగా జగన్మోహన్ రెడ్డి వారి సంక్షేమం కోసం పాటుపడుతున్నారని అన్నారు. స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి నాలుగు శాతం రిజర్వేషన్లను మైనారిటీలకు కల్పించడం వల్లనే నేడు వేలాదిమంది మైనారిటీ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ మరియు ఉన్నత స్థానాల్లోనూ స్థిరపడిపోయారని రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్ గుర్తు చేశారు.

## ఓటు హక్కు వినియోగంపై సంకల్పం, బైక్ ర్యాలీ

కనిగిరి, మేజర్‌న్యూస్: ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కనిగిరి డివిజన్ ఆర్.డి.ఓ జాన్ ఇర్విన్ అన్నారు. మంగళవారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా సార్వత్రిక ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు, నైతికంగా ఓటింగ్ వేయడానికి ప్రజలను మరి ముఖ్యంగా యువతను ప్రేరేపించేందుకు కనిగిరి డివిజన్ కేంద్రమైన కనిగిరి పట్టణంలో సంకల్పం పేరుతో మెగా బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ ఆర్.డి.ఓ కార్యాలయం నుండి ప్రారంభమై పామూరు బస్టాండ్, నాజ్ సెంటర్ మీదగా ఎన్నికల పర్వం దేశానికి గర్వం, ఆశించను నోటు ఆయుధం నా ఓటు, ఓటు హక్కును వినియోగిద్దాం ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం అనే నినాదాలతో ఎం.పి.డి.ఓ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.డి.ఓ జాన్ ఇర్విన్ మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. యువ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొని ఓటర్లను చైతన్య పరచాలని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో స్వీప్ నోడల్ అధికారి శ్రీరాములు, ఎం.పి.డి.ఓ యం.మహేష్ బాబు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు మంద్రు ప్రవీణ్ కుమార్, పారా లీగల్ వాలంటీర్ యం.రమేష్ బాబు, గ్రామీణ, పట్టణ సచివాలయం ఉద్యోగులు, బీఎల్‌వోలు, సెక్టార్ అధికారులు, సూపర్‌వైజర్లు ఉపాధిహామీ సిబ్బంది, మెప్మా సిబ్బంది, డ్వాక్రా సిబ్బంది, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, పట్టణ, గ్రామీణ యువత పాల్గొన్నారు.




## కొత్తకోట పంచాయతీలో టిడిపికి షాక్ ఇచ్చిన రజకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తకోట పంచాయతీలోనీ రజకులు టిడిపి వీడి వైఎస్ఆర్సిపిలో చేరారు. దొడ్డి వెంకటేశ్వర్లు వారితోపాటు వారి అనుచరులు దాదాపు 20 కుటుంబాలు టిడిపిని వీడి వైఎస్ఆర్‌సీపీలో చేరడం జరిగింది వీరందరికీ పార్టీ కండువా కప్పి సాదరంగా గిద్దలూరు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జున రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.

# సంక్షేమం-అభివృద్ధికి ఓటు వేయండి

## - విజయసాయిరెడ్డి, బుర్రా

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ఉలవపాడులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి, కందుకూరు నియోజకవర్గం అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ మంగళ వారం రోడ్ షో నిర్వహించారు. బడుగు బలహీన వర్గాల పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీయేనని, ఎన్నికల్లో ఎంత ఖర్చు పెట్టినా మమ్మల్ని గెలిపించే బాధ్యత





శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి అన్న చూసుకుంటారని ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి తెలిపారు. దొంగల పార్టీ తెలుగుదేశం పార్టీని బలపరచకండి పేదవారికి విద్యా, వైద్యం, సంక్షేమం, అభివృద్ధి అన్ని రకాల సహకరిస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలపరిచి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలి పించాలని ఓటర్లను అభ్యర్థించారు. కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ జగనన్న పంపిన మనిషిని ఈ ప్రాంతంలో వెనుకబడిన ప్రజలు ఉన్నారని వారిని అభివృద్ధి చేయాలని జగన్ మోహన్ రెడ్డి తనను పంపించారని ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అన్ని వర్గాలవారు కలిసి కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఎంపీ అభ్యర్థిగ విజయసాయిరెడ్డిని మా ఇద్దరిని గెలిపించాల్సిన బాధ్యత మీపై ఉందని, 13న జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మా ఇద్దరిని గెలిపించాలని ఆయన ఓటర్లను విజ్ఞప్తి చేశారు.రోడ్ షో భాగంలో కనకదుర్గమ్మ, విఘ్నేశ్వర స్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు,ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కదిరి బాబురావు వ్యవసాయ విద్యార్థుల పానీయాలు పంపిణీ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయ సేవాపథకం కార్యక్రమంలో భాగంగా నాలుగవరోజు మంగళవారం గ్రామంలో వేసవి



ఎండలు తీవ్రతదృష్ట్యా చల్లని పానీయాలు అందించారు. ఈ సందర్భంగా వేసవికాలం ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజలు నిమ్మరసం మజ్జిగ చల్లని పానీయాలు తీసుకుని ఆరోగ్యవంతంగా ఉండాలని అదేవిధంగా వడదెబ్బ తగలకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్థులకు అవగాహన కల్పించి అనంతరం మజ్జిగ చల్లని పానీయాలు అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ యన్.త్రిమూర్తులు, యన్ యస్ యస్ ప్రోగ్రాం ఇంచార్జి డాక్టర్ యస్.జనార్దన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సైకిల్‌కు ఓటువేయండి : టిడిపిని గెలిపించండి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం కోసం సైకిల్ గుర్తుమీద ఓటువేసి టిడిపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని టీడీపీ ఉమ్మడి కూటమి నాయకులు అన్నారు. ప్రజాసంక్షేమానికి టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు అదేవిధంగా ఉమ్మడి ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ మంగళ వారం మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలు ఎన్డీఏ కూటమి మేనిఫెస్టోతో



పేదప్రజలు ఆర్థిక సంక్షేమం అభివృద్ధి చెందడానికి ఉపయోగ పడుతుందని అంతేకాకుండా వివిధ వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక నిధులు మంజూరు చేయనున్నట్లు రాష్ట్రంలో రామరాజ్యం స్థాపనకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ,టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడటానికి టీడీపీ యంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిలను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్రంలో అవినీతి దోపిడీ ఆరాచక మాఫియాల వైసీపీ ప్రభుత్వానికీ చరమగీతం పాడాలని టిడిపిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గొట్టిపాటికి మద్దతుగా ఎన్నికల ప్రచారం





అద్దంకి మేజర్ న్యూస్: పురపాలక సంఘ పరిధిలోని నాలుగు, ఐదు వార్డులలో గల 168, 169 బూత్ లలో ఉమ్మడి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా మంగళవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 168 వ బూత్ లో నాలుగో వార్డ్ కౌన్సిలర్ మాగులూరి తిరుపతమ్మ,169 వ బూత్మా లో మాజీ కౌన్సిలర్ రామిశెట్టి అంజలి స్థానికులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈనెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న గొట్టిపాటి రవికుమార్ కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాగులూరు గోపాలకృష్ణ, రామిశెట్టి రవి, దూళిపాళ్ల వెంకటరత్నం, రావులపల్లి వెంకట్రావు, పొన్నలూరి కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# విజయపథంలో సురేష్ ప్రచారం

## - వైసీపీ క్యాడర్‌లో ఉత్సాహం

టంగుటూరు, మేజర్‌న్యూస్: ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో కొండేపి నియోజకవర్గ పరిధిలో వైసీపీ అభ్యర్థి, మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రచారం విజయపథం వైపు దూసుకెళు ంది. కొన్ని నెలల ముందు మాత్రమే నియోజకవర్గం సమన్వయ కర్త బాధ్యతలు చేపట్టినప్పటికి తక్కువ సమయంలోనే నియోజకవర్గంలోని 6 మండలాల్లో మొత్తం 112 పంచాయతీల్లో ప్రచారాన్ని దాదాపు పూర్తి చేశారు. మంగళవారం టంగుటూరు మండలంలో జరిగిన ప్రచార కార్యక్రమం వైసీపీలో ఎంత జోష్ నింపిందో అర్థమవుతుంది. టంగుటూరు మండలంలోని తేటుపురం గ్రామంలో యువకులు ఉత్సాహంతో దాదాపు 250 బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. అడుగడుగునా పూలవర్షం కురిపిస్తూ తమ నేత జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకునేందుకు కొండేపిలో సురేష్‌ను గెలిపించుకుంటామని నినాదాలు చేశారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై హారతులు పడుతూ సురేష్‌కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పసకుదురు, అనంతవరం గ్రామాల్లో జరిగిన ప్రచారంలో పెద్దసంఖ్యలో కార్యకర్తలు, నాయకులు హాజరై సురేష్ కు బ్రాహ్మరథం పట్టారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా వైసిపి క్యాడర్ మొత్తం ప్రచారంలో ముందుకు కదులుతున్నారు. మంత్రి సురేష్ కూడా తనదైన శైలిలో ప్రసంగాలు చేస్తూ పదునైన మాటలతో ప్రతిపక్ష పార్టీ లోపాలను, మోసాలను ఎత్తిచూపుతో వైసీపీ క్యాడర్లో ఉత్సాహం నింపే విధంగా జగనన్న





చేపట్టిన సంక్షేమ పాలనపై సవివరంగా వివరిస్తూ ఓటరులను చైతన్య పరుస్తున్నారు. నియోజకవర్గంలో వైసిపికి బలమైన ఓటింగ్ ఉన్నప్పటికీ నాయకుల మధ్య ఉన్న గ్రూపుల బెడద కారణంగా 2014, 2019 ఎన్నికల్లో ఓటమిపాలయ్యామని ఈసారి ఆ తప్పిదం జరగనివ్వకుండా చూస్తామని నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ముందుకు కదులుతున్నారు. మనమంతా ఒకే వర్గం అని అది జగనన్న వర్గం అని మంత్రి సురేష్ తన ప్రసంగాల్లో వివరిస్తూ అందరినీ ఏకతాటిపైకి తీసుకురావడంలో సఫలీకృతమయ్యారు. మొత్తానికి ఈసారి కొండేపి నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరటం ఖాయమని వైసిపి కార్యకర్తలు, నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అనంతవరం సర్పంచ్ శ్రీనివాసరాజు, ఎంపీటీసీ కసుగుర్తి కోటేశ్వరరావు, నాయకులు ఏవీఎస్ రాజు, కసుకుర్తి వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, భాస్కర రెడ్డి, కన్నా వెంకట్రావు, గుంతోటి శ్రీనివాసరావు, కసుకుర్తి పోలయ్య, మెండ శ్రీనివాసరావు, రామకృష్ణ, జిల్లా చంద్రశేఖర్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చీమకుర్తిలో యువసంకల్పం కార్యక్రమం విజయవంతం

## - బైక్ ర్యాలీలో పాల్గొన్న యువత..

చీమకుర్తి, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టరు మరియు జాయింట్ కలెక్టరు ఆదేశాల మేరకు మంగళవారం చీమకుర్తిలో యువసంకల్పం కార్యక్రమాన్ని నిర్వహించారు. మే 13న పోలింగ్ జరుగుచున్న నేపథ్యంలో అందరు తమ ఓటును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా వినియోగించుకోవాలని నినదిస్తూ ప్రతి ఓటరుకు అవగాహన కల్పిస్తూ చీమకుర్తి పట్టణంలో యువత బైక్ ర్యాలీలు



నిర్వహించటం జరిగింది. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేసి ఓటు వేస్తాం మీరు కూడా ఓటు హక్కును వినియోగించుకోవాలని సందేశమిస్తూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీమకుర్తి సి.ఐ.ఓ.దుర్గా ప్రసాదు, మున్సిపల్ కమిషనర్ ఈశ్వరరాజు, చీమకుర్తి ఎంపిడిఓ రాఘవేంద్ర, సంతనూతలపాడు ఎంపిడిఓ యం.శ్రీహరి, మద్దిపాడు ఎంపిడిఓ సి.హెచ్.శ్రీహరి, ఆర్.ఐ.వెంకటేశ్వరరెడ్డి, అన్ని సచివాలయాల ఉద్యోగులు, పంచాయతీల కార్యదర్శులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 405 మంది పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకోవాల్సి ఉంది

చీమకుర్తి, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు నియోజక వర్గ పరిధిలో 1932 మంది పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకోవాల్సి ఉండగా ఇప్పటి వరకు 1527 మంది పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకోవటం జరిగిందని, ఇంకా 405 మంది పోస్టల్ బ్యాలెటు ఓట్లు వినియోగించుకోవాల్సి ఉందని ఎన్నికల అధికారి తెలిపారు. పోస్టల్ బ్యాలెట్లకు ఈ నెల 9 వరకు వినియోగించుకొనేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించటం జరిగిందని ఎన్నికల అధికారి తెలిపారు.

# జోరుగా ఉమ్మడి కూటమి ఎన్నికల ప్రచారం

చీరాల, మేజర్ న్యూస్: బీజేపీ మహిళా మోర్చ ఎన్డీ కూటమి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. మండలంలోని దేవాంగపురి రామ మందిరం వీధిలో ముఖ్య అతిథులు గౌరాబత్తుని జయశంకర్ మరియు నాసిక శివాజిలు నాయకులతో కలిసి మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌ను, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును మనమందరం కలిసి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుత్తి



సుజాత, బుసము విజయకుమారి, గుంటూరు సుశీల, నాసిక అరుంజ్యోతి, గౌరాబత్తుని రుసేంద్రమని తదితర టిడిపి, జనసేన, బీజేపీ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కరణం వెంకటేష్‌బాబుకే మా మద్దతు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబుకే మా పూర్తి మద్దతు అని మాజి కౌన్సిలర్ చెల్లి బాబురావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 32వ వార్డుకు చెందిన సుమారు 65 కుటుంబాలు మంగళవారం చెల్లి బాబురావు ఆధ్వర్యంలో కరణం వెంకటేష్‌బాబును కలుసు కున్నారు. ఈ సందర్భంగా చల్లి బాబురావుతో పాటు వైసీపీలోకి చేరిన 65 కుటుంబాల వారికి కరణం



వెంకటేష్‌బాబు పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గుంద్ర నహోబు, పెనుమల్ల పాపారావు, చెల్లి పాపారావు, మోషే, సన్ని, సురేంధ్ర, డేవిడ్, అవినాష్, యేసయ్య, తెలగతోటి రత్న రాజు, అభిషేక్, ప్రభు, గురిమెట్ల వినయ్, కాలగడ్డ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎన్ సమక్షంలో చేరిన వైకాపా నేతలు




నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ :అధికార వైకాపా నుండి తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. చేర్వానుప్పలపాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు కొల్లూరి మారుతితో పాటు మరో 20 కుటుంబాలు, మాచవరం గ్రామంలోని దళిత కాలనీకి చెందిన మరో 50 కుటుంబాలు మంగళవారం సంతనూతలపాడు నియోజకవర్గ కూటమి పార్టీ అభ్యర్థి బిఎన్ విజయకుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి బిఎన్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నాయకులకు కార్యకర్తలకు తగిన గుర్తింపు న్యాయం జరగటం లేదన్నారు. ఆ పార్టీ నేతలు కింది స్థాయి నాయకులను విస్మరించి అవమానించడం జరుగుతుందన్నారు. దాంతో విసుగు చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు తమ నాయకుడు చంద్రబాబు పై నమ్మకంతో తమ పార్టీలో చేరటం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తప్పక విజయం సాధించి అధికారంలోకి వస్తామని దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యామిని బాల రాష్ట్ర కార్యదర్శి అరక స్వాములు మండల పార్టీ అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ గుమ్మడి సాయిబాబా, కాకర్ల లక్ష్మి వరప్రసాద్, షేక్ ఖాజావలి, గ్రామ పార్టీ అధ్యక్షులు కనపర్తి చిన్న మేడికొండ మురళి, పాద శ్రీధర్, చుండూరు వెంకటేశ్వర్లు, కొంజేటి ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

# తెదేపాతోనే అన్ని వర్గాల అభివృద్ధి

## మాచవరం ఎన్నికల ప్రచారంలో బిఎన్ విజయ్‌కుమార్




నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి జరుగుతుందని సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ అన్నారు. షేర్వానుప్పలపాడు మాచవరం బి.నిడమానూరు తిమ్మసముద్రం గ్రామాలలో మంగళవారం నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, ఎన్నికల శంఖారావం కార్యక్రమంలో బిఎన్ మాట్లాడారు. గ్రామ గ్రామాన పార్టీ శ్రేణులు మహిళలు పూల వర్షం కురిపిస్తూ హారతులు ఇస్తూ కూటమి పార్టీ అభ్యర్థి బి ఎన్ విజయ్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు ఆయా గ్రామాలలో ఆయన మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్ర అభివృద్ధి సూన్యమన్నారు స్వార్థం కోసమే పాకులాడుతున్న వైకాపాను ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ కల్పించేలా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను రూపకల్పన చేసి ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి ప్రజలకు షూరిటీ కల్పించడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా తేనేటి కృష్ణ ప్రసాదును ఎంపీగా గెలిపిస్తే నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తామని వివరించారు. మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందిస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యామిని బాల, మండల పార్టీ అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్, రైతు అధ్యక్షులు ఇంటూరి శ్రీనివాసరావు, కాకర్ల లక్ష్మి వరప్రసాద్, యూనిట్ ఇంచార్జ్ గుమ్మడి సాయిబాబా, ఇక బైరాగి బెల్లం సురేంద్ర, గుమ్మడి విజయ్, డాకా శ్రీనివాస్ రెడ్డి, మంగమూరి మధు, ముద్దన రవి, బి. సెల్వం, మెట్టు సుబ్బయ్య, స్వర్ణ కిషోర్ బాబు, నున్నా ఉమామహేశ్వరరావు, జనసేన మండలాధ్యక్షులు భూపతి మురళీమోహన్, కొంజేటి ధనుష్, టిడిపి జనసేన, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# టిడిపిలోకి వలసల జోరు

## వైసిపిని వీడిన 16, 45 డివిజన్ల నేతలు, కార్యకర్తలు, మహిళలు

## దామచర్ల, మాగుంట సమక్షంలో పార్టీ తీర్థం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : తెలుగు దేశం పార్టీలోకి వలసల జోరు కొనసాగుతోంది. మంగళవారం 16, 45వ డివిజన్‌కు సంబంధించిన వైసిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పార్టీని వీడారు. కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, మాగుంట శ్రీనివాసులురెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

**16వ డివిజన్‌లో...**

నగరంలోని 16వ డివిజన్‌కు చెందిన వైసీపీ నాయకులు ఉంగరాల మురళి టిడిపిలోకి చేరారు. కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారితో పాటు వారి అనుచరులు, బంధువులు 100 మంది వైసిపి కార్యకర్తలు టిడిపిలోకి చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**45వ డివిజన్‌లో...**

ఒంగోలులోని దామచర్ల జనార్ధన్ నివాసంలో 45వ డివిజన్‌కు చెందిన వైసిపి మహిళలు టిడిపిలోకి చేరారు. వారి అనుచరులు, కుటుంబ సభ్యులు 35 మంది టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఒంగోలులో డోర్ టు డోర్ ప్రచారం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పట్టణం 6వ డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ డోర్ టు డోర్ ప్రచారంలో ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి మరదలు సంధ్య రెడ్డి, వాణి, చెల్లెళు హితారెడ్డి, మేనకోడళ్ళు ప్రణతి, మనవరాలు జాహ్నవి, క్షత్రియ, దామచర్ల జనార్దన్ అక్క మాధవి, కుమార్తె అనిషాలక్ష్మి, మరదలు డా. హిమబిందు, కోడలు హారిక, కుటుంబ సభ్యులు, ఆత్మకూరి బ్రహ్మయ్య, శ్రీ సాయిరామ్, తదితర నాయకులు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# చంద్రన్నకు తోడుగా మేము సైతం

## ఎన్ఆర్ఐ టిడిపి విభాగం పోస్టర్‌ను ఆవిష్కరించిన నూకసాని

ఒంగోలు, మేజర్‌న్యూస్ : 2024లో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకి అండగా ఎన్నారై టిడిపి విభాగం రాష్ట్రంలో భారీగా ప్రచారం చేస్తుంది. యువతకు చంద్రబాబు ఇచ్చిన హామీలలో ఉద్యోగాల కల్పన అంశంలో ఎన్నారై టిడిపి విభాగం నుంచి లక్ష ఉద్యోగాలను కల్పిస్తామని ఎన్ఆర్ఐ టిడిపి విభాగం ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీని ఎన్ఆర్ఐ టిడిపి విభాగం నేత దాసరి రమేష్ మంగళవారం జిల్లా తెదేపా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విదేశాల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఎన్ఆర్ఐ టిడిపి విభాగం కృషి చేస్తుందని బాలాజీకి తెలియజేశారు. ఇదే అంశాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులతో కలిసి ప్రజలకు వివరిస్తున్నామని దాసరి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీకి ఎన్ఆర్ఐ టిడిపి విభాగం పోస్టర్‌ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి, టిడిపి రాష్ట్ర ట్రైనర్ డాక్టర్ పసుపులేటి పాపారావు, పూర్ణచంద్ర, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌ను ఓడించాలి: 139 బిసీ కులాల జేఏసీ ఛైర్మన్ మిరియం శ్రీనివాసులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జగన్‌రెడ్డిని గద్దె దించితేనే బిసీల బ్రతుకులు మారతాయని 139 బిసీ కులాల జేఏసీ ఛైర్మన్ మిరియం శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఒంగోలులోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మిరియం మాట్లాడారు. ఈ రాష్ట్రంలో బీసీ వ్యతిరేక పరిపాలన నడుస్తుందన్నారు. ప్రతీ రోజూ బీసీల మీద దాడులు సహజం అయినాయని ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన లేదని, బీసీ నాయకులు రామచంద్ర యాదవ్ పై కక్ష కట్టి దాడులు చేస్తూ ఎన్నికలలో ప్రచారం కూడా చేయనీకుండా అక్రమ కేసులు బనాయించి రామచంద్ర యాదవ్‌ని ఇబ్బందులకు గురి చేస్తున్న జగన్ పాలన పోవాలని విరియం శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మళ్లీ ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన రావాలంటే జగన్ పోవాలి అని పిలుపిచ్చారు. బీసీలందరూ రానున్న ఎన్నికల్లో అవిశ్రాంతంగా శ్రమించి 'జగన్ పోవాలి - బీసీల బ్రతుకులు మారాలి' అని మన నినాదం చేసుకొని జగన్ అధికారం నుండి దిగిపోయేలాగ సైనికుల్లా పోరాడాలని కోరుకున్నారు. యాదవ జేఏసీ జిల్లా అధ్యక్షులు చిరుమామిళ్ళ గోపికృష్ణ యాదవ్ మాట్లాడుతూ ప్రతిరోజూ నా బీసీలు అని చెప్పే జగన్ రెడ్డి తన పరిపాలన మొత్తం బీసీలను అణగదొక్కడానికే సరిపోయిందని ఈ 5 సంవత్సరాల కాలంలో ఈ రాష్ట్రంలో షుమారు 300 మంది బీసీలు హత్యకు గురైనారని, 1000 మంది బీసీలపై తప్పుడు కేసులు పెట్టారని, 3000 మంది బీసీలు దాడులకు గురైనారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం ఉన్న బీసీల రిజర్వేషన్లు జగన్ రెడ్డి 24 శాతంకు తగ్గించి బీసీలకు తీవ్ర అన్యాయం చేశారని కావున రానున్న ఎన్నికల్లో బీసీలు అందరూ 'జగన్ పోవాలి - బీసీల బ్రతుకులు మారాలి' అనే నినాదం చేసుకొని ప్రతిఒక్క బీసీని చైతన్య పరచి జగన్‌ని గద్దె దింపేవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సోదరులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్లెల్లో విరుగుతున్న ఫ్యాన్ రెక్కలు

ఇంటూరికి జైకొడుతూ తెలుగుదేశంలోకి కొనసాగుతున్న భారీగా వలసలు





కందుకూరు, మేజర్‌న్యూస్: జగన్మోహన్ రెడ్డిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, ఇటు ప్రభుత్వ పనితీరు దారుణంగా ఉండటం, గ్రామాల్లో అభివృద్ధి కనిపించకపోవడం.... అదే సమయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు పట్ల నమ్మకంతో వైసీపీకి గుడ్ బై చెప్పేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. తెలుగుదేశం పార్టీలోకి కొద్దిరోజులుగా చేరికలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. పల్లెల్లో వైసీపీని వీడుతున్న ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలను గమనిస్తున్న రాజకీయ విశ్లేషకులు ఆ పార్టీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ ఓటమి తథ్యమనే అభిప్రాయానికి వస్తున్నారు. కందుకూరు నియోజకవర్గంలో ఎప్పుడూ రానంతగా, ఈ దఫా ఎన్నికల్లో ఇంటూరి నాగేశ్వరరావుకు కనీవిని ఎరుగని విజయం వరిస్తుందన్న ప్రచారం పెద్ద ఎత్తున నడుస్తోంది. కందుకూరు మున్సిపాలిటీ ఉలవపాడు, వలేటివారిపాలెం, గుడ్లూరు మండలాలకు చెందిన అనేక గ్రామాల నుంచి అధికార పార్టీ నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. గత కొన్ని రోజులుగా తెలుగుదేవం పార్టీలోకి వైకాపా నుంచివలసల పరంపరక కొనసాగుతుంది. ఒక వైపు ఇంటూరి ఇస్తున్న నమ్మకం, మరో వైపు వైకాపా ప్రభుత్వంపై అపసనమ్మకంతోపాటు ఇంటూరి స్థానికుడని ఆయన వైపు ఉంటే ఏ సమయ్య వచ్చిన అండగా ఉంటారనే నమ్మకంతోనే పార్టీలోచేరుతున్న టిడిపిలో చేరుతున్న వారు అంటున్నారు. తాజాగా మంగళవారం నియోజకవర్గం వ్యప్తంగా 200 కుటుంబాలకు పైగా వివిధ ప్రాంతాల్లో ఇంటూరి సమక్షంలో టిడిపిలోచేరారు.







### ఉలవపాడు మండలంలో....

కరేడు పంచాయతీ అలగాయపాలెం పాతరెడ్డిపాలెం గ్రామానికి చెందిన కోమట్ల వెంకటరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మహేష్, స్వామిరెడ్డి, ఏడుకొండలు, రమణారెడ్డి, పెద్దవెంకటరావు, కావూరి శివారెడ్డి, పాదాల మురళీకృష్ణ, తిరుమల, ప్రభాకరరెడ్డి, గొట్టి రాము ఇంకా 70 మంది పార్టీలో చేరారు.కొత్తరెడ్డిపాలెంనుంచి పెల్లేటి వెంకటరామిరెడ్డి, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, శ్రీను, రామకృష్ణయ్య, నాగరాజు, గుమ్మడి శ్రీను, వెంకటేశ్వర్లు, రఘురామయ్య, పాదాల నాగరాజు, శ్రీను తదితరులు పెద్దఎత్తున పార్టీలో చేరారు.

వీరేపల్లి ఎస్టీకాలనీ నుంచి యాకసిరి అంజయ్య, వెంకట రమణయ్య, సుబ్బారావు, రమణయ్య, నాగరాజు, బుల్లయ్య, శ్రీను, శంకర్ తాత, చెంచుకళ్యాణ్, లక్ష్మయ్య, కామేశ్వరి, మానికల చిన్నబ్బాయి, మునుస్వామి, రావూరి చెంచయ్య, సుబ్బారావు, పాట్లూరి చెంచయ్య, రావూరి నరసింహ, చెంచయ్య, పొట్లూరి లక్ష్మయ్య, చెంచయ్య తదితరులు పార్టీలో చేరారు.ఆత్మకూరు నుంచి మద్దిరాల కృష్ణప్రసాద్, తాటితోటి రామారావు, శ్రీరాములు, నక్కా కొండలరావు, ఇంకా పలు కుటుంబాలవారు టిడిపిలో చేరారు.

### కందుకూరు మున్సిపాలిటీ లో....

మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాద్రిపాలెం గ్రామం నుంచి జిల్లెల్లమూడి వెంకటేశ్వర్లు, మల్లికార్జున, కొండయ్య, వెంకటేశ్వర్లు, శ్రీను, మనోహర్, గుత్తా మల్లికార్జున, మాల్యాద్రి, రాములు, శ్రీను, ఉన్నం బాలకృష్ణ, మందాడి రామకృష్ణ, ఇంకా భారీ సంఖ్యలో పార్టీలో చేరారు. కందుకూరు పట్టణంలోని 12వ వార్డు లో షేక్ రంతుల్లా, షేక్ జిలాని, 24 వార్డుకు చెందిన షేక్ రహీం భాష, ఇంకా పలువురు వైసీపీకి రాజీనామా చేసి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

### వలేటివారిపాలెం మండలంలో....

నూకవరం గ్రామంనుంచి దాచర్ల చినకొండయ్య, వెంకటరావు ఆధ్వర్యంలో.. పెద్దనరసింహం, నరసింగరావు, ఇంటూరి రాజశేఖర్, బద్దిపూడి భాస్కరరావు, రమేష్, కృష్ణ, సురేష్, కిషోర్, నాగేశ్వరరావు, సురేంద్ర, ఇజ్రాయిల్, జక్రయ్య, మధు, నరసయ్య, సూరపోగు నరసింహం, జగన్, దావులూరి కోటయ్య, మన్నం మాల్యాద్రి, లక్ష్మయ్య తదితరులు పార్టీలో చేరారు.

శాఖవరం నుంచి దడబడ మాల్యాద్రి, బందెల అంజయ్య ముప్పాళ్ళ పెదమాలకొండయ్య, కసుకుర్తి శ్రీను, ఉప్పాడ శ్రీనివాసులు, గడ్డం గురుస్వామి, సుధాకర్, సవలం చెన్నకృష్ణ, చెన్నయ్య తదితరులు పార్టీలో చేరారు. అత్తింటివారిపాలెం నుంచి జువ్విగుంట మాల్యాద్రి, మాలకొండయ్య, మాధవ, వలేటి వెంకటేశ్వర్లు, విజయరామరావు, లక్ష్మీనారాయణ, నరసింహం, సత్తెనపల్లి మల్లికార్జున కుటుంబాలు పసుపు కండువాలు కప్పుకున్నారు. చెర్లోపాలెం నుంచి కొణిదెల వీరనారాయణ, పేరయ్య రాఘవులు, వసంతరావు, మాధవరావు ఇంకా పలు కుటుంబాలు టిడిపి గూటికి చేరాయి

### గుడ్లూరు మండలంలో...

మోచర్ల పంచాయతీ తెట్టు గ్రామం నుంచి రిటైర్డ్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి అలహరి బాలకృష్ణ, కె.మల్లికార్జునరావు, తిరుమల, మండే కృష్ణారావు, సాయి, వెంకటేశ్వరరాజు, కత్తుల రంగనాథ్, గౌస్ బాషా, పేరం శ్రీనివాసులు, గోపి, మస్తాన్ తదితరులు పార్టీలో చేరగా.. సీనియర్ న్యాయవాది భట్టరుశెట్టి సాయిశంకర్ మద్దతు తెలిపారు.

# టిడిపి కూటమి గెలుపుకోసం ప్రచారం

కందుకూరు, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరుతూ కందుకూరు తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ బంధువుల ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం చేశారు. పట్టణంలోని శ్రీ అయ్యప్ప గుడి పరిధి, నాంచారమ్మ



కాలనీ, పెద్ద బజారు, శివాలయం తదితర ప్రాంతాల్లో రిటైర్డ్ ఉద్యోగులను, బ్రాహ్మణ బంధువులను కలిసి మద్దతు కోరారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రిటైర్డ్ ఉద్యోగులకు, పెన్షనర్లకు తీవ్ర అన్యాయం జరిగిందని, కనీసం దాచుకున్న సొమ్మును కూడా పొందలేని దుస్థితి ఏర్పడిందని, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రతి నెల కరెక్ట్ గా పెన్షన్ చేతికి వచ్చేదని, వైసీపీ ప్రభుత్వంలో రోజుల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉందన్నారు.అలాగే పూజరుల కు కూడా తెలుగు దేశం పార్టీ వచ్చిన తర్వాత ప్రాధాన్యత ఇస్తుందని కాబట్టి పూజరులు,రిటైర్డ్ ఉద్యోగులు వాస్తవ పరిస్థితులపై ఆలోచించి, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావును బలపరచాలన్నారు. కార్యక్రమంలో మంచిరాజు మురళీమోహన్, నారాయణం రాధాకృష్ణ, పెట్లూరి. సుబ్బారావు, పెట్లూరి. సత్యం, మతుకుమల్లి. సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నా మద్దతు కుందూరు నాగార్జున రెడ్డికే

**- స్వతంత్ర అభ్యర్థి ముడియం వెంకట రామిరెడ్డి**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణం లో సమావేశంలో స్వతంత్ర అభ్యర్థి ముడియం వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరు వైసీపీకి ఓటు వేయాలని గిద్దలూరు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి ముడియం వెంకట రామిరెడ్డి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి సమక్షంలో మాట్లాడారు.

# ప్రకాశంలో వ్యక్తిత్వ వికాస బోధన

కందుకూరు, మేజర్‌న్యూస్: సమాజంలో ఏ వ్యక్తి అయినా సత్ప్రవర్తన, నడత వారి ప్రగతికి బాటలు వేసుకోగలుగుతారని వ్యక్తిత్వ వికాసకులు, ప్రముఖ సీనియర్ పత్రీజీ శిష్యుడు ధ్యాన బోధకులు రాము స్పష్టం చేశారు. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ రెండవ సంవత్సరం బి.టెక్ చదువుతున్న



విద్యార్థులకు మంగళవారం ఆయన వ్యక్తిత్వ వికాసం, ధ్యాన ప్రాధాన్యతలపై బోధన చేశారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య చెప్పారు. విద్యార్థి దశలో మంచి నడత విజయాలకు మూలంగా ఉంటుందనేది తన స్వానుభవమన్నారు. ఒక అధ్యాపకునిగా వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దానని ఒక్కో తరగతికి 4-5 గురు విద్యార్థులను ముందుగా గుర్తించి వారిని మంచి వైపు మలచడం లక్ష్యంగా చేసుకుంటానన్నారు అందులో 3-4 గురు సత్ప్రవర్తన వైపు నడిచినా తనకు విజయంగా భావించి ఆత్మసంతృప్తి పొందుతుంటానన్నారు. శ్వాస మీద ధ్యాస:- కందుకూర్ లో దశాబ్ద క్రితం పిరమిడ్ వ్యవస్థాపకునిగా తాను బోధనలు ప్రారంభించానని, ఒక వ్యక్తికి దీని ద్వారా జీవితంలో మార్పు తీసుకువచ్చినా తన జీవితం ధన్యం గా భావిస్తానని చెప్పారు. ఇందులో భాగంగా పలు వ్యాధులతో బాధపడుతూ వైద్యుల చుట్టూ తిరిగే వారిని పదుల సంఖ్యలో ధ్యాన ప్రక్రియ ద్వారా మందు బిళ్ళలకు దూరం చేయగలిగానన్నారు. "శ్వాస మీద ధ్యాస అట, అదే ధ్యానమట కొంత కొంత ధ్యానమట - ఎంతో లాభమట" లాంటి కీర్తనలతో విద్యార్థులను అలరించారు. రోజు రెండు మూడు విడతలగా రెండు గంటలు ధ్యానం చేస్తే ఎంతటి వ్యాధి అయినా రూపుమాసి పోతుందని పలు ఉదాహరణలతో వివరించి విశ్వాసాన్ని ఔత్సాహాన్ని కలిగించడం విశేషమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య వెల్లడించారు.

# ప్రకాశం అసోసియేట్ ప్రొఫెసర్ కు పి.హెచ్.డి



కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఎలక్ట్రానిక్స్ విభాగానికి అదే మరో (పిహెచ్‌డి) డాక్టర్ కిరీటం దక్కింది. అసోసియేట్ ప్రొఫెసర్ జి.సురేష్ ఈనెల నాలుగో తేదీన పి.హెచ్.డి అందుకని డాక్టర్ డిగ్రీకి అర్హులయ్యారు. చెన్నైలోని డాక్టర్ ఎంజిఆర్ ఎడ్యుకేషనల్ రీసెర్చి ఇన్సిట్యూట్ నుండి సురేష్ పి.హెచ్.డి సాధించారని కాలేజీ అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ వెల్లడించారు. 'జన్ బేస్ డ్ హైబ్రిడ్ కంప్రెసన్ ఫర్ హైరేజ ల్యూషన్ ఇమేజెస్' అంశంపై మూడేళ్ల పాటు ఆయన చేసిన పరిశోధనలకు పి.హెచ్.డి లభించిందని విజయ్ వివరించారు. దేశంలో ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ ఎంజీఆర్ రీసెర్చ్ ఇన్ స్ట్యూట్ నుండి తమ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ సురేష్ డాక్టరేట్ పొందడం తమకు గర్వకారణమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య హర్షం వ్యక్తం చేశారు. ప్రకాశం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం సహచర ప్రొఫెసర్లు,లెక్చరర్లు మరియు కాలేజీ ఏఓ వి.హరిబాబు ఈ సందర్భంగా సురేష్ ను అభినందనలతో ముంచేత్తారు.

# టిడిపిని గెలిపించాలని ఎంఆర్‌పిఎస్ ప్రచారం

కందుకూరు, మేజర్‌న్యూస్: ఎస్సీ వర్గీకరణ చేస్తామని ముందుకు వచ్చిన చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి గా గెలిపించుకోవడం కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు కందుకూరు మండలంలోని కోవూరు ప్రశాంతి కాలనీ మోపాడు గ్రామాల్లో తిరిగి ఇంటింటి ప్రచారం చేశారు.



ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వర్ల దేవదాసు మాదిగ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో మాదిగ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక్క లోన్ కూడా ఇయ్యని చరిత్ర జగన్ కే దక్కుతుంది. మాదిగలకే కాకుండా సబ్ ప్లాన్ రద్దవడం వల్ల దళితులందరికీ అన్యాయం జరిగిందన్నారు. ఈ మోసాన్ని దళిత సమాజం గుర్తించాలని అన్నారు. దళిత సమాజం మొత్తం కూడా ఆలోచించి ఓటు వేయాలని, రాబొయే ప్రభుత్వం ఎన్‌డిఏ కూటమిదేనని అన్నారు . గ్రామాలలో పచారం చేస్తుంటే అద్భుతమైన స్పందన వస్తుందని అన్నారు. చంద్రబాబు నాయుడు గెలువు తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాదిగ కాంతారావు మాదిగ కోటయ్య మాదిగ వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దర్శి దశనే మారుస్తాను

- ఓటమి భయంతోనే నాపై వైసిపి అసత్య ప్రచారాలు
- గొట్టిపాటికి బ్రహ్మరథం పట్టిన ప్రజలు







ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందంటే అది టిడిపి హయాంలో నే నని, కొంతమంది 20 సంవత్సరాలు నుండి దర్శి అభివృద్ధికి కృషి చేశామని చెబుతున్నారని నియోజకవర్గం లో వాళ్ళు చేసిన అభివృద్ధి ఏమి లేదని, వాళ్ళు చేసిన అభివృద్ధి ఉంటే చెప్పావచ్చుగా అని, తనను గెలిపిస్తే దర్శి దశ మార్చి కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తాను అని దర్శి ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ముండ్లమూరు మండలంలోని కెల్లంపల్లి, బసవపురం, కొక్కెర కొండయ్య పాలెం, శ్రీనివాస నగర్, జగత్ నగర్, నందమూరి నగర్, తండా,వేముల, కమ్మవారి పాలెం, రాజ గోపాల్ రెడ్డి నగర్ లో దర్శి నియోజకవర్గ టిడిపి - జనసేన -బిజెపి ఉమ్మడి కూటమి ఎమెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పమిడి రమేష్ తో కలసి ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ వైకాపా నాయకులు ఓటమి భయం తో తన పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, కనీసం మహిళ అనికూడా చూడకుండా తనపై వైకాపా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని, వారి చెల్లి, తల్లి పై కూడా ఇటువంటి ప్రచారాలు చేస్తారని ఆమె ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వం లో మహిళా లకు రక్షణ లేదని అన్నారు. జగన్ అతని తల్లి,తోబుట్టువులు ను వేదిస్తున్నాడని, ఇంకా మహిళా లకు ఏమి రక్షణ ఏమి ఉంటుందని అన్నారు. అవినీతి మచ్చ లేని కుటుంబం గొట్టిపాటిదని అన్నారు.



### మళ్లీ చంద్రబాబు రావాలి

### - మన సమస్యలు తీరాలి...

ముండ్లమూరు మండలంలోని కెల్లంపల్లి, వేముల గ్రామ పంచాయతీలోని గ్రామాలు సమస్యలతో సతమతమవుతున్నాయి మౌలిక సదుపాయాల కల్పనలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది రోడ్లు లేవు డ్రైన్లు లేవు కనీసం రవాణా వ్యవస్థ కూడా అధ్వానంగా మారింది. పురిటినప్పులతో తల్లి ఈ రోడ్లపై వెళ్ళాలంటే కాన్పు జరిగే దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి.. నిన్న దర్శి వచ్చినప్పుడు మన ప్రాంత సమస్యలను మన కాబోయే ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకి వివరించడం జరిగింది. పెద్దదిక్కుగా దర్శి ప్రాంత అభివృద్ధికి మన చంద్రన్న భరోసానిచ్చారు.

నేను కూడా చెప్తున్నాను కనీస వసతులు కల్పించేందుకు మీ సేవకురాలుగా పని చేస్తా మీ బిడ్డగా ఆదరించండి మీ సోదరిగా అభిమానించండి మీ ఇంటి బిడ్డగా గొట్టిపాటి ఆడబిడ్డగా దీవించండి మా తాత గొట్టిపాటి హనుమంతరావు మా నాన్న గొట్టిపాటి నరసయ్య ఇక ఓటమి ఎరుగని ప్రజానాయకుడు మా బాబాయి గొట్టిపాటి రవికుమార్ ఈ ప్రాంతానికి చేసిన సేవలు మీ అందరికీ తెలుసు ఆనాడు మార్టూరు నియోజకవర్గంలో ఉన్న ఈ ముండ్లమూరు మండలంలో గొట్టిపాటి వారి అభివృద్ధి ఏ గడపను అడిగినా తెలుస్తుంది అందరూ నాకు చెబుతున్నారు ప్రచార సందర్భంగా మీ తాతయ్య ఈ రోడ్డు వేశాడు మీ తాత బోరేశారు మీ తాత ఈ స్కూలు కట్టారు నాకు ఎంతో ఆనందంగా అనిపిస్తుంది వారి వారసురాలుగా వారి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్తానని మీ అందరికీ మాటిస్తున్నాను. మీ సమస్యలు తీర్చడానికి వచ్చాను దాచుకోవడానికి దోచుకోవడానికి కాదు మా కుటుంబ చరిత్ర మీకు తెలుసు మీ బిడ్డగా ఆదరించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి నన్ను ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డి ని గెలిపించాలని ప్రతి ఒక్కరినీ పేరుపేరున కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో మండల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, మహిళలు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గొట్టిపాటి లక్ష్మీకి మాదిగ మహానాడు వెల్ఫేర్ అసోసియేషన్ మద్దతు

దర్శి, మేజర్‌న్యూస్: మాదిగ మహానాడు వెల్ఫేర్ అసోసియేషన్ మద్దతు ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికేనని ప్రకాశం జిల్లా నాయకులు పందుల మోషే అన్నారు. కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి మాదిగ మహానాడు వెల్ఫేర్ అసోసియేషన్ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని తెలియజేశారు. గత వైకాపా ప్రభుత్వంలో మాదిగల మాత్రమే కాక దళిత బహుజనలందరూ చాలా ఇబ్బందులకు గురికాబడ్డారని




అన్నారు.ఎవరైనా ఎదిరిస్తే రాష్ట్రంలో వారిని అరెస్టులు చేశారు లేదా వారిని చంపేశారు. కాబట్టి ఈసారి దళిత బహుజనులు అందరూ కూటమి కే ఓటు వేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ మహానాడు వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మిట్టా శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడిపాటి బాజీ జనసేన నాయకులు బొట్టుకు రమేష్ బాబు, రామారావు, చిరంజీవి, కొండయ్య, కిషోర్, మాదిగ మహానాడు నాయకులు శామ్యూల్, సుధాకర్, సుందర్, ఏలీయా, మహేష్, నోవా, కిషోర్, నరసింహారావు పాల్గొన్నారు.

## గెలుపు ఓటములపై ఎవరి ధీమా వారిది

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ప్రధాన పార్టీల ప్రచారం తుదిదశకు చేరుకుంది. రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల వాతావరణం రోజు రోజుకు వేడిక్కెతుంది. అలాగే సంతనూతలపాడు నియోజకవర్గంలోని చీమకుర్తి మండలంలో ప్రధాన పార్టీలైన వైఎస్సార్‌పార్టీ, తెలుగుదేశం పార్టీల ప్రచారం గ్రామాలతో గడప గడపకు ప్రారంభమైన తుదిదశకు చేరుకుంటుంది. అలాగే ఓటర్లును ఆకర్షించే అన్ని కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. దీంతో గెలపు ఓటములపై నేతల ధీమా ఎవరి ధీమా వారికి ఉంది. ప్రధానంగా ఎంత ఆధిక్యాలతో గెలుపు ఓటములను నిర్ణయించే పరిస్థితికి రావచ్చునని రాజకీయ విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. ఓటమి చెందే అభ్యర్థి ఎవరి వల్ల ఓటమి చెందారో అన్న విశ్లేషనలో... ప్రదానంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజు అటు తెలుగుదేశం పార్టీ, వైసీపి పార్టీ రెండింటులోను పనిచేసిన అనుభం, పరిచయాలతో ఆయన కుమారుడు సంతనూతలపాడు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉండి కొనసాగుతున్నారు. అంతే కాకుండా బలమైన ఓటు బ్యాంకు కలిగిన ఆయన కుల సామాజిక వర్గ ఓట్లును ప్రత్యేకంగా ఆకర్షించే అవకాశాలు ఉన్నాయి. దీనివల్ల అటు టిడిపి, వైసీపిలకు ఎక్కువ నష్టం ఎవరికి జరుగతుందో అన్న అంచనాలను విశ్లేషిస్తున్నారు. అలాగే మరికొన్ని ఇండిపెండెంట్ అభ్యర్థులు కొంత ప్రభావితం చూపించే అవకాశాలు లేకపోలేదు. దీనితో భారీ అంచనాలతో ఉన్న ప్రధాన పార్టీల నేతల భవిష్యత్తు తారుమారు అయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనావేస్తున్నారు.

## ఎన్డీఏ కూటమి అభ్యర్థిని గెలిపించాలని ఎన్నికల ప్రచారం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని సోమేపల్లి గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన పార్టీ నాయకులు కొసన ప్రసాదు, పసుపులేటి సుధాకర్, గుండారపు శ్రీను, భీమిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు రాంబాబు, శ్రీకాంత్, లక్ష్మయ్య, బాబూజీల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ఎర్రగొండపాలెం నియోజకవర్గ కూటమిఅభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబుకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డికి చెరొక ఓటు వేసి వారి ఇరువురిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.



చంద్రబాబు విడుదల చేసిన మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటికి ప్రచారం చేశారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబును గెలిపించుకోవల్సిన అవసరం ఉందని ఈ ఎన్నికలు డబ్బుకు 22 సంవత్సరాల పోరాటానికి జరుగుతున్న యుద్ధం అని ఒక అవకాశం ఇవ్వండి అని ప్రజలకు వారు విజ్ఞప్తి చేశారు. ఎన్డీఏ కూటమి మీ అభ్యర్థిగా బలపరిచిన అభ్యర్థి మా గుంట శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబులను ఈ నియోజకవర్గంలో గెలిపించుకుంటే నియోజకవర్గంలో గల సమస్యలను సర్కార్ ద్వారా త్వరితగతన పరిష్కరించుకోవచ్చని తెలిపారు. మీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## హోమ్ ఓటింగ్‌లో విజయ్ కుమార్ తల్లిదండ్రులు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన టంగుటూరులో మంగళవారం మండల టిడిపి అధ్యక్షులు కామని విజయ్ కుమార్ తల్లిదండ్రులైన కామని రామయ్య, శేష రత్నం ఇరువురు హెూం ఓటింగ్‌లో పాల్గొన్నారు. కామని రామయ్య, శేషారత్నం ఇరువురి వయసు రీత్యా పెద్దవాళ్లు కావటంతో భారత ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం తహసిల్దార్ ఆధ్వర్యంలోనే హెూమ్ ఓటింగ్ టీం కామని రామయ్య, శేషారత్నం గృహం చేరుకోగా రామయ్య, శేషారత్నం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో హెూమ్ ఓటింగ్ టీం పాల్గొన్నారు.



## వైసీపీ అసమర్థ పాలనలో రాష్ట్రం అధోగతి పాలు

- రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం
- సినీ నటుడు నారా రోహిత్

రేపల్లె ,మేజర్‌న్యూస్: వైసీపీ 5 ఏళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాల నాశనమైందని సినీ నటుడు నారా రోహిత్ అన్నారు. మంగళవారం నాడు బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లి మండలం బలుసుల పాలెం, మెట్ట గౌడ పాలెం, నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం జలదంకిలో ఎన్డీయే కూటమికి మద్దతుగా నారా రోహిత్ ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.... జగన్ అసమర్ధ పాలనతో ఈ రాష్ట్రం చీకట్లోకి వెళ్లిపోయింది. 2019లో మనం తప్పు చేసి ఒక రాక్షసుడిని సీఎంగా ఎన్నుకున్నాం. ఆ రాక్షసుడి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు తెలుగుదేశం-జనసేన-బీజేపీ మూడు పార్టీలు ముందుకొచ్చాయి. నాడు



రావణాసురుడిని చంపడానికి లక్ష్మణుడు, హనుమంతుడు, వానర సైన్యం కలిసినట్లు నేడు వైసీపీ రాక్షస పాలనను అంతం చేయడానికి మూడు పార్టీలు కలిశాయి. మే 13వ తేదిన ఓటు ద్వారా ఆ రాక్షసుడిని అంతమొందిద్దాం. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. పోలింగ్ రోజు ప్రతి ఒక్కరూ మీ ఓటు హక్కుని వినియోగించుకోవాలి. సమర్ధవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలి. రేపల్లె ప్రజల కష్ట, నష్టాల్లో తోడుండే నాయకుడు అనగాని సత్యప్రసాద్ ని మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించండి.

వైసీపీ 5 ఏళ్ల పాలనలో రాష్ర్టంలో అభివృద్ది లేదు, సంక్షేమం లేదు, అన్ని రంగాలు నాశనమయ్యాయి. అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టగల ఏకైనా నాయకుడు చంద్రబాబు నాయుడు. రాజధాని అమరావతి, పోలవరం రాష్ట్రానికి రెండుకళ్లుగా భావించి నిర్మారం చేపట్టారు, లోటు బడ్జెట్ లో సైతం అనేక సంక్షేమ పథకాలు అందించారు. రేపు ఎన్నికల్లో ఎన్డీయే కూటమిని గెలిపించి చంద్రబాబు నాయుడును మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలి. టీడీపీకి ఓటేసి మన పిల్లల భవిష్యత్తుకి బంగారు బాటలు వేసుకోవాలి. అందరూ మే 13న ఖచ్చితంగా పోలింగ్ బూత్ లకు వెళ్లి ఓటేసి ఎన్డీయే కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి. పవన్ కల్యాణ్ సినిమాలోని డైలాగు లా లాస్ట్ పంచ్ మనదైతే ఆ కిక్కే వేరబ్బా అన్నట్లు మీ లాస్ట్ పంచ్ బ్యాలెట్ పైన పడాలి. వైసీపీ ఫ్యాను రెక్కలు తెగి కింద పడాలని రోహిత్ అన్నారు.



## 44 కుటుంబాలు టిడిపిలో చేరిక

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో టీడీపిలోకి వలసలు కొనసాగుతున్నాయి. పీ.సి.పల్లి మండలం నేరేడుపల్లికి చెందిన 18 కుటుంబాలు, సీ.ఎస్.పురం పట్టణానికి చెందిన 20 కుటుంబాలు, పామూరు మండలం బొడవాడకు చెందిన 6 కుటుంబాలు వైసీపి వీడి టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో మంగళవారం టీడీపిలో చేరారు. ఈ సంధర్భంగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. వైసీపి పాలనలో జరిగిన అభివృద్ధి సూన్యమని తెలిపారు. ఎన్డీఏ కూటమి విదుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుస్తుందని పేర్కొన్నారు. టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న ట్రిపుల్ ఐటి, రైల్వే నిర్మాణం, నిమ్జ్, వెలిగొండ ప్రాజెక్టు, ఇంటింటికి కుళాయి నీరు వంటి సమస్యలు పరిష్కరిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి టీడీపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు బొబ్బూరి రమేష్, మన్నేపల్లి కార్తిక్, మన్నేపల్లి రవి, ముత్యాల సుబ్బారెడ్డి, గుర్రం హరి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

**- ముస్లింల ఆత్మీయ సమావేశంలో మౌలానా ముస్తాక్ అహమ్మద్**

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సౌజన్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన ముస్లింల ఆత్మీయ సమావేశ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మౌలానా ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ ముస్లింల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అన్నారు. గత ప్రభుత్వంలో కూడా తెలుగుదేశం ఎన్డీఏతో కలిసి ఉన్నప్పటికీ ముస్లింల సంక్షేమానికి ఎలాంటి డోకాలు లేకుండా అభివృద్ధి చేశారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గడిచిన ఐదు సంవత్సరాలు కాలంలో ముస్లింలకు ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఆయన అన్నారు. ఇప్పుడు కూడా ముస్లింల అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని అన్నారు. మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలో ఈద్గాల అభివృద్ధి గాని, ఖబరస్తాన్ల కాంపౌండ్ గోడలు గాని నా హయాంలోనే జరిగాయని అన్నారు. ముస్లింలకు ఏమి కావాలో, ఏమి చేయాలో నాకు బాగా తెలుసు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోమౌలానా ముస్తాక్ అహ్మద్, రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, ఇమ్మడి కాశీనాథ్ జనసేన ఇన్చార్జి, రసూల్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు, మౌలాలి, టౌన్ ప్రెసిడెంట్, ఇబ్రహీం, రాష్ట్ర కార్యదర్శి, ఖాజా షరీఫ్, రాష్ట్ర కార్యదర్శి, మొగల్ ఫిదా హుస్సేన్ బేగ్, మైనారిటీ నాయకులు, సయ్యద్ సాదిక్, జనసేన జిల్లా కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గరికపాటి

దర్శి, మేజర్‌న్యూస్: కురిచేడు మండలం వెస్ట్ గంగవరం గ్రామానికి చెందిన సుంకర వెంకటేష్ ముండ్లమూరు మండలం ఈదర గ్రామానికి చెందిన కొందారు ప్రసన్న జ్యోతి, పులిచర్ల అనూష ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసి గత కొంత కాలంగా ఉద్యోగావకాశాల కోసం ప్రయత్నిస్తున్నారు. వారి ప్రతిభను గుర్తించినగరికపాటి వెంకట్ వారికి తన సంస్థలో ఉద్యోగం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం వారికి మంగళవారం ఆఫర్ లెటర్ అందజేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆనందంతో వెంకట్‌కి కృతజ్ఞతలు తెలిపారు.





# ప్రజా కంటక పాలనకు త్వరలోనే చరమ గీతం

**- జగనాసురుడి పాలనకు మే 13 డెడ్ లైన్ - ప్రజలకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే గొట్టిపాటి**





సంతమాగులూరు, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో " ఓటు అనే ఆయుధంతో " వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడనున్నారని జగనాసురుడి పాలన నుండి రాష్ట్రాన్ని విముక్తి చేసే బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుందని స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు మండలంలోనిఏల్చూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు వైసీపీకి కంచుకోటగా ఉన్న ఏల్చూరి గ్రామంలో గ్రామ ప్రజలు మహిళలు హారతులిచ్చి దిష్టి తీసి గ్రామంలోనికి సాదరంగా ఆహ్వానించారు రాష్ట్రానికి ఆయు పట్టుగా ఉన్న పోలవరం ప్రాజెక్టును అటకెక్కించారని అమరావతిలో ప్రజా వేదిక కూల్చివేతతో జగన్మోహన్ రెడ్డి పతనం మొదలైందని ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రాన్ని రాష్ట్ర అభివృద్ధిని 20 సంవత్సరాలు వెనుకకు తీసుకెళ్లినారని ప్రభుత్వ చర్యలను ఆయన దుయ్యబట్టారు రాష్ట్రంలో అక్రమ మైనింగ్ ఇసుక దోపిడీ చేసిన వైసీపీ నాయకులు రాష్ట్రానికి అభివృద్ధి నిరోధకులుగా తయారయ్యారని మే 13వ తేదీన సమాజంలోని మేధావులు ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన విమర్శించారు టిడిపి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ప్రత్యేక పథకాలతో రాష్ట్రాన్ని తీర్చి దిద్దేందుకు చంద్రబాబు నాయుడు ప్రకటించిన పథకాలు సమాజంలో అన్ని వర్గాల అభివృద్ధికి ఉపయోగపడతాయని ఆయన తెలిపారు 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఆర్థిక సాయం ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితం ప్రతి రైతుకు పెట్టుబడి సాయం కింద 20 వేల ఆర్థిక సాయం వంటి అభివృద్ధి పథకాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరిగెత్తించే బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు మహిళా నాయకులు నాగు బోతు సుజాత మాజీ ఎంపీపీ అట్లా చిన్న వెంకటరెడ్డి చేవూరి వాసిరెడ్డి చినగాలయ్య పెద్ద ఎత్తున మహిళలు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెవిరెడ్డి ,అన్నాలకు ఆశీర్వదించండి..అభివృద్ధి చేస్తారు

**- అన్నా రాంబాబు కోడలు అన్నా అనూష**

పొదిలి,మేజర్‌న్యూస్:రానున్న ఎన్నికల్లో ఎంపిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని,ఎమ్మెల్యేగా అన్నా రాంబాబులను ఆశీర్వదిస్తే,నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతారని అన్నా రాంబాబు కోడలు,అన్నా కృష్ణచైతన్య సతీమణి అన్నా అనుషా అన్నారు.మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు గెలుపును కాంక్షిస్తూ మంగ్లవారం నగర పంచాయతీ పరిధిలోని



కటూరివారిపాలెం సంఘంలో ఆమె ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.వైకాపా ఐదేళ్ళ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను ఆమె ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు.ఎంపిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా అన్నా రాంబాబును గెలిపించాలని అభ్యర్థించారు.కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,మాజీ జడ్పీటిసి వి సాయిరాజేశ్వరరావు,వైకాపా నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు,మాజీ వైకాపా పట్టణ కన్వీనర్ షేక్ రబ్బానీబాష,నగర పంచాయతీ వైకాపా కన్వీనర్ షేక్ నూర్జహాన్‌బేగం,మండల మహిళా నాయకులు దోర్నాల వరలక్ష్మమ్మ,మెట్టు రమణమ్మ,మాజీ ఎంపిటిసి షేక్ గౌసియాబేగం, రమాంజనేయులు, వరికూటి శిరీషా,గుంటూరి అనురాధ,పుష్ప,ఉడుముల రమణమ్మ,పద్మ,దోర్నాల మౌనిక,లక్ష్మి ,దింటకుర్తి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## 16వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన హర్ష వర్ధన్

అద్దంకి, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ మంగళవారం సాయంత్రం పట్టణంలోని 16 వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులోని ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఈనెల మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ బాపట్ల ఎంపీ అభ్యర్థి తేనేటి కృష్ణ ప్రసాద్ లను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు సురక్షిత మంచినీటి సరఫరా మిథ్యగా మారుతోందని, వైకాపా ప్రభుత్వ అస్తవ్యస్త పాలనలో త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులు నిత్యకృత్యంగా మారాయన్నారు. అద్దంకి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చేపట్టిన శాశ్వత మంచినీటి పథకానికి తెలుగుదేశంపార్టీ హయాంలో 84 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని, కానీ నేటికీ పనులు పూర్తి చేయకపోవడం ప్రజలపట్ల బాధ్యత ఏపాటిదో అర్థం చేసుకోవచ్చని చెప్పారు.టిడిపి అధికారంలోకి రాగానే ఇంటింటికీ రక్షిత తాగునీటి కుళాయి కనెక్షన్ అందిస్తామని హర్షవర్ధన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నేతలు, కార్యకర్తలు, గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.



## ఓటమి భయంతోనే దాడులు

**- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**- ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తా - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**



దర్శి, మేజర్‌న్యూస్: వైకాపా నాయకులకు ఓటమి భయం పట్టుకుందాందని దీనితో టిడిపి నాయకులుపై దాడులకు పాల్పడు తున్నారని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని చందలూరు గ్రామంలోని శెట్టినేని సత్యనారాయణ అనే టిడిపి నాయకునిపై సోమవారం రాత్రి వైసిపిరౌడీ మూకలు దాడిచేసి గాయపరిచారు. దర్శి ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆయనను



దర్శి నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పరామర్శించారు. దర్శి వైసీపీ కార్యకర్తల అరాచకం ఉన్నారని టిడిపికి ఓటేస్తే చంపేస్తాం అంటూ బెదిరింపులకు పాల్ప డుతూ టిడిపి నాయ కులుపై దాడులు చేస్తున్నారని అన్నారు. చందలూరు గ్రామంలో అర్ధరాత్రి టిడిపి నాయకునిపై వైసీపీ కార్యకర్తల దాడి చేసి బలమైన రాడ్‌తో తలపై కొట్టగా ఆయనకు తీవ్ర గాయలు అయ్యాయి. తలకు తీవ్ర గాయాలు దర్శి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన గొట్టిపాటి లక్ష్మి పరామర్శించారు.తలకు తీవ్ర గాయం కావడంతో ఎనిమిది కుట్లు పడ్డాయాని బాధితుడు శెట్టినేని సత్యన్నారాయణ తెలిపారు. దాడి చేసిన వైసిపి మూకలపై వెంటనే చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఎన్నికల కమిషన్ ఫిర్యాదు చేయనున్నట్లు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల టిడిపి అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, చందలూరు గ్రామ టిడిపి నాయకులు ఎంపీటీసీ అందం సత్యనారాయణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైకిల్ గుర్తుకు ఓటేసి గొట్టిపాటి లక్ష్మిని, మాగుంటని గెలిపించండి

**- మాగుంట రాఘవ రెడ్డి సతీమణి చందన -**



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో దర్శి నియోజకవర్గ కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ విజయాన్ని చేకూరే విధంగా ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గొట్టిపాటి లక్ష్మిని అఖండ మెజార్టీతో గెలిపించాలని మాగుంట రాఘవ రెడ్డి సతీమణి చందన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి గొట్టిపాటి లక్ష్మి మీ ఇంటి ఆడబిడ్డ లాగా ఆదరించి అలాగే మాగుంట శ్రీనివాసరెడ్డి మీ కష్టసుఖాల్లో పాలుపంచుకునే వ్యక్తి కాబట్టి ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల సమన్వయకర్త ఎర్రంశెట్టి చిరంజీవి, జనసేన వీర మహిళ సుజాత, ఒంగోలు పార్లమెంటు కార్యవర్గ సభ్యులు సుబ్బయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు రామ లక్ష్మయ్య, జనసేన నాయకులు తూము రవి కుమార్, తోట కృష్ణ, టిడిపి నాయకులు గోపిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి (చందన), సానే ఆంజనేయులు, బద్దుల శీను, గూడ పుల్లారెడ్డి, గిరిబాబు, వై.కాశి రెడ్డి, బి.కార్తిక్, షేక్ మీరా మొహిద్దిన్, డాని, వై.సురేష్, సానే సురేష్, మాజీ సర్పంచ్ గుజ్జుల సుబ్బారెడ్డి, తోట సుబ్బారావు, మోటమర్రి ప్రసన్న, నేరేళ్ల కిశోర్, మహిళలు పాల్గొన్నారు.

## నేడు గొట్టిపాటి ఎన్నికల ప్రచారం



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దర్శి మండలంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. ఉదయం 7 గంటలకు మారెడ్డి పల్లి, చందలూరు, బట్టువారిపల్లి, పులిమి వారి పల్లి, చందలూరు ఎస్‌సి కాలనీ, లింగన్న పాలెం, తుమ్మెదల పాడు గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. సాయంత్రం బసిరెడ్డి పల్లి, బండి వెలిగండ్ల, ఎర్ర ఓబ్బన్న పల్లి, బండి వెలిగండ్ల, లంకోజనా పల్లి గ్రామాలలో గొట్టిపాటి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. ఈ ప్రచారంలో టిడిపి, జనసేన, బి.జె.పి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు.

## మనోహర్‌ను కలిసిన మల్లిఖార్జున్

**కూటమి అభ్యర్థి గొట్టిపాటి గెలుపునకు కృషి చేయండి**



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దర్శి ఎన్.డి.ఎ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి విజయానికి కృషి చేయాలని జనసేన రాజకీయ వ్యవహారల కమిటీ చైర్మన్ నాందేడ్లా మనోహర్ కోరారు. నాదెండ్ల మనోహర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో ఎన్.డి.ఎ కూటమి అధికారంకి రావటం ఖాయం అని అన్నారు. ఎన్.డి.ఎ కూటమితోనే అభివృద్ధి సాధ్యం అని నాదెండ్ల అన్నారు. పవన్ కళ్యాణ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం పోరాడుతున్నారని అన్నారు.

## తెలుగు జాతి ఆత్మ గౌరవం టిడిపితోనే

**మండల టిడిపి నాయకులు బీజ్జం సుబ్బారెడ్డి**



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: తెలుగు జాతి ఆత్మ గౌరవం టిడిపితోనే సాధ్యం అని, తెలుగు ప్రజలు ఆత్మగౌరవం నిలబెట్టడానికి ఏర్పడిన పార్టీ తెలుగు దేశం పార్టీ అని మండల టిడిపి నాయకులు బీజ్జం సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఒంగోలు యంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాస రెడ్డిని గెలిపించాలని వివిధ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైకాపా నియంతృత్వ సంకెళ్లు తెంచి రాష్ట్రానికి స్వేచ్ఛ వాయువులు అందించే దీరుడు చంద్రబాబు నేనని అన్నారు. గొట్టిపాటి లక్ష్మి, మాగుంట శ్రీనివాసరెడ్డిని గెలిపించాలని బీజ్జం సుబ్బారెడ్డి, గోపనబోయిన ఫిలిప్ రాజు, చంద్రశేఖర్ రెడ్డి, టిడిపి నాయకులు ప్రచారంలో నిర్వహించారు.

# వైసీసికి రోజులు దగ్గరపడ్డాయి: స్వామి



కొండపి, మేజర్‌న్యూస్: రాష్ట్రాభివృద్ధి సూన్యంగా మార్చిన వైసీపీ ప్రభుత్వాని ఇంటికి సాగ నంపే సమయం వచ్చిందని ఎమ్మెల్యే, కొండపి ఎన్డిఏ కూటమి అభ్యర్థి స్వామి అన్నారు. ఆయన మంగళవారం సాయంత్రం మండలంలోని ముప్పారాజుపాలెం, అనకర్లపూడి, నెన్నూరుపాడు, మూగచింతల గ్రామాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ నెల 13న జరగనున్న ఎన్నికలో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా మాగుంట శ్రీనివాసుల రెడ్డికి సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అధికార పార్టీపై నిప్పులు చేరిగారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని, ఉద్యోగాల కల్పనలో జగన్ రెడ్డి ప్రభుత్వం వెనుకబడిందని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పులుపాలు చేశారని ఏద్దేవా చేశారు. యువతని మత్తుకు బానిసలని చేశారనారు. ఉద్యోగులను సైతం ఇబ్బందులు పాలు చేసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైసీపీనే అన్నారు. అభివృద్ధి ప్రధాత దర్శనికుడు, 40 ఏళ్ల రాజకీయ అనుభవం కలిగిన నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఈ రాష్ట్రానికి ఎంతైనా ఉందని ఆయన సూచించారు. పాతే కొండపి నియోజకవర్గ నూతన ఇంచార్జి, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌పై విమర్శనస్త్రాలు సంధించారు. ఆయన రాష్ట్ర మంత్రిగా వున్న సమయంలో కొండపికి మంజూరైనా ప్రభుత్వ డిగ్రీ కాలేజీని ఎందుకు నిర్మించలేక పోయారని ప్రశ్నించ్చారు.

నియోజకవర్గ ఇంచార్జి భాద్యత లు చేపటాక కొండపి అభివృద్ధి గుర్తుకు వచ్చిందా అని వ్యంగస్త్రాలు సంధించారు. కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం, కిష్టంపల్లి, దొడ్డిచింతల, సీతారాంపురం, కుటాగుండ్ల, ముప్పలపాడు, దాసల్లపల్లి, వి.ఆర్.పురం గ్రామాల్లో బాబును మళ్ళీ రప్పిద్దాం అనే కార్యక్రమం మండల యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాల నారాయణ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు రావాలంటే ఉపాధి కావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అమరావతి రాజధాని కావాలంటే సైకిల్ గుర్తుకు ఓటేయా ప్రతి ఒక్కరూ అభివృద్ధి సంక్షేమం జరగాలంటే సైకిల్ గుర్తుకు ఓటు వేసి కనిగిరి కూటమి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ఒంగోలుఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ అధ్యక్షులు కూరాకు బాలనారాయణ యాదవ్, మల్లెబోయిన కోటపాటి శేషయ్య, గంగరాజు యాదవ్, ఘోర వెంకట రంగయ్య, దిరిశనం వెంకటేశ్వర్ రెడ్డి, మూరక వెలుగొండ స్వామి, అంకాలయ్య, బొప్పరాజు పరశురాం, బొప్పరాజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నుంచి వైసీపీలోకి చేరికలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బద్దిపూడి గ్రామంలో పారిశ్రామిక వేత్త కూనం రాఘవరెడ్డి, సర్పంచ్ అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు టిడిపి కార్యకర్తలు వైసిపిలో మంగళవారం చేరారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి, కందుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూదన్ యాదవ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.




## చంద్రబాబు కుట్రలో ఈసీ ఆయుధంగా మారింది: కోన రఘుపతి

బాపట్ల టౌన్, మేజర్ న్యూస్ : బాపట్ల పట్టణంలోని వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోన రఘుపతి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషనర్ లేక బాబు కమిషనర్ అన్నట్లు ఉంది ఈసీ వ్యవహార శైలి వేరే రాష్ట్రంలో లేని విధంగా ఇక్కడ ఆన్ గోయింగ్ మూడు స్కీముల నిధుల విడుదలను బాబు డైరెక్షన్లో ఈసీ అడ్డుకోవడం అభ్యంతరకరమన్నారు. విద్యా దీవెన, ఇన్ పుట్ సబ్సిడీ నిధులు విడుదల చేయకూడదని కోడ్ అమలు లోఉందని తీసి చెప్పింది. చివరకు సబ్సిడీపై విత్తనాల సరఫరా కూడా చేయకూడదనటం ఈ మూడు పథకాలు ఇవ్వాళ ఎన్నికల సమయంలో అనౌన్స్ చేసినవే కావే. గత ఐదేళ్ల నుంచి రాష్ట్రంలో లబ్ధిదారులైన నిరుపేదలకు జగన్ ప్రభుత్వం అందిస్తున్నవే. అమలులో ఉన్న స్కీములకు ఎన్నికల కోడ్ వర్తించదని అందరికీ తెలిసిన విషయమే. కానీ ఈసీ మాత్రం తన నిబంధనలకు అనుగుణంగా కాకుండా చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటోంది. చంద్రబాబు కుట్ర పేదవర్గాల పై ఏ స్థాయిలో ఉంటుందని అనటానికి ఇవే ఉదాహరణ. చంద్రబాబు ఎంతటి దుర్మార్గుడు ఎంతటి పైసా చికత్వం అతనిలో ఉంటుందో ప్రజలు గ్రహించాలన్నారు.

ఇవన్నీ చూస్తూ కూడా ఈసీ చంద్రబాబుకు వత్తాసు పలకటం మంచిది కాదు. అందుకే ఈసీ తక్షణమే తన నిర్ణయాన్ని కొన పున సమీక్షించుకోవాలి. కొనసాగుతున్న పథకాలు కనుక నిధులు జమకు అనుమతి ఇవ్వాలి. అని ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, కొట్ర కొండలు, నాగవరపు కృష్ణమూర్తి, బుర్లే అనిల్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగిదాం - ప్రజాస్వామ్యాన్ని గెలిపిదాం




కొండపి, మేజర్‌న్యూస్: ప్రలోభాలకు లోనుకాకుండా, ఓటు హక్కును వినియోగిదాం, ప్రజాస్వామ్యాన్ని గెలిపిదాం అంటూ ఎంపీడీఓ నాగమణితో కలిసి అంగన్వాడీ, ఎంపీడీఓ, వంటి పలు శాఖల ఉద్యగులు నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. మంగళవారం ఎంపీడీఓ నాగమణి ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం నుంచి ఉద్యోగులు బ్యానర్లు పట్టుకొని, కామేపల్లి బస్టాండ్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోనీ ఎన్టీఆర్, మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు విగ్రహాల కూడలి వరకు ప్రదర్శన నిర్వహించారు.

ఈ సందర్భంగా మద్యం వద్దు మనీ వద్దు నిర్భయంగా ఓటు వేద్దాం. నిజాయితీగా ఓటు వేద్దాం ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో భాగంగా కొండపి నియోజకవర్గ పరిధి లో ని సచివాలయ సిబ్బంది ద్విచక్ర వాహనాలపై ప్రదర్శన నిర్వహి స్తూ, ఓటు గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ప్రత్యేక ఆకర్షణ నిలిచింది. ఈనెల 13 జరగబోయే ఎలక్షన్లలో ప్రతి ఒక్కరు ఎటువంటి భయందోళనలు లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని. పట్టణ ప్రజలకు తెలియజేశారు.